# జిల్లాలో 73.15 శాతం పోలింగ్

- ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ
- అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రత
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు




16లో...

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 28, మే 2024 | 16 పేజీలు



# సవ్యంగా ఎమ్మెల్సీ పోలింగ్



**ప్రభాతవార్త, సూర్యాపేట :** నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల నియోజవకర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం సవనయంగా జరిగింది. ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటలలోపు కేంద్రాల్లో ఉన్న ఓటర్లతో కొంత సమయం ఇచ్చి ఓట్లు వేయించారు. అనంతరం భరా బందోబస్తు మధ్య నల్లగొండ ఎఫ్సీఐ గోడంకు బ్యాలెట్ బాక్సులను తరలించారు. సూర్యాపేట జిల్లాలో 37,669 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 25,447 మంది, మహిళలు 12,222 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 25,447 మంది, మహిళలు 12,222 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 73.15 శాతం పోలింగ్ జిల్లాలో నమోదయింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 22,988 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 13,715 మంది, మహిళలు 9,273 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 67.45 శాతం పోలింగ్ నమోదయింది. నల్లగొండ జిల్లాలో 80,871 మంది ఓటర్లకు గాను 53,981 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 66.75 శాతం పోలింగ్ నమోదయింది.

2వ పేజీలో...

- సూర్యాపేట జిల్లాలో 73.15 శాతం పోలింగ్
- యాదాద్రి భువనగిరి జిల్లాలో 65.45 శాతం పోలింగ్
- నల్లగొండలో 66.75 శాతం పోలింగ్
- పోలింగ్‌లో పురుషులదే ఆధిక్యత
- కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు
- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు
- బందోబస్తు నడుమ నల్లగొండకు తరలించిన బ్యాలెట్ బాక్సులు

## అమెరికా రోడ్డు ప్రమాదంలో యాదగిరిగుట్ట
# యువతి మృతి

**శోకసముద్రంలో సౌమ్య కుటుంబ సభ్యులు**





**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** అమెరికాలో యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన యువతి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరి పలికి చెందిని గుంటిపల్లి సౌమ్య(24) తండ్రి కోటేశ్వర్ అనే యువతి 2022 ఆగస్టులో ఉన్నత విద్యను అభ్యసించడానికి అమెరికాలోని ఫ్లోరిడా వెళ్లి అట్లాంటిక్ యూనివర్సిటీలో ఎమ్మెస్ పూర్తి చేసి ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తుంది.

16లో...



## సేవలు బరువై ...
# వసతులు కరువై ..

**పని భారం నడుమ కొట్టుమిట్టాడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లు**

**భువనగిరి, ప్రభాతవార్త ::** సేవలు బరువై, వసతులు కరువై పనిభారం నడుమ ఫీల్డ్ అసిస్టెంట్‌లు క్షేత్రస్థాయిలో కొట్టుమిట్టాడుతున్నారు. గత 18 యేండ్లుగా ఫీల్డ్ అసిస్టెంట్ వృత్తినే నమ్ముకుని కుటుంబ భారాన్ని నెట్టుకుంటూ వస్తున్నారు. ఎంతోమంది నేతలు ఇలా వస్తూ అలా పోతున్నారే తప్ప ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్‌ల దిశ దశా మార్చే నాధుడే కరువ్వడంతో నిత్యం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 1540 గ్రామపంచాయతీలు ఉండగా వాటి పరిధిలో కేవలం 1070 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లే నేడు క్షేత్రస్థాయిలో విధులను నిర్వహిస్తున్నారు.

2వ పేజీలో...



# సవ్యంగా ఎమ్మెల్సీ పోలింగ్













మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సోమవారం నిర్వహించిన నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల నియోజవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సజావుగా జరిగింది. ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చుసుకోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. కేంద్రాల వద్ద కట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. 100 మీటర్ల పరిధిలో ఎవరిని ఉండనివ్వకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. సూర్యాపేట జిల్లాలో 71 పోలింగ్ కేంద్రాలు, నల్లగొండ జిల్లాలో 97, యాదాద్రి భువనగిరి జిల్లాలో 37 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సవ్యంగా సాగింది. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభించారు. ఎండాకాలం కావడంతో ఉదయాన్నే పట్టభద్రులు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సవ్యంగా సాగింది. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభించారు. ఎండాకాలం కావడంతో ఉదయాన్నే పట్టభద్రులు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. దూర ప్రాంతాల్లో ఉంటున్న వారు మధ్యాహ్న సమయానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లను అనుమతించలేదు. జంబో బ్యాలెట్ బాక్స్‌లను ఏర్పాటు చేశారు. ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాల్లో జంబో బ్యాలెట్ బాక్సులు ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఎడమ చేతి చూపుడు వేలుకు ఇంకు పెట్టారు. ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న మండలాల్లో రెండు నుంచి మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మైక్రో అబ్జర్వర్లు, సెక్టార్ అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. పరిస్థితిని సమీక్షించారు. ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. రెవెన్యూ డివిజనల్ అదికారులు కూడా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పలుచోట్ల వృద్ధ, వికలాంగ గ్రాడ్యుయేట్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీల్ కుర్చీల సహాయంతో పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లి ఓటు వేశారు. కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేశారు. ఉదయం నుండి ఓటర్లు కేంద్రాలకు వచ్చి సమయం ముగిసేంతవరకు ఓట్లు వేశారు. పలువురు అధికారులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు వినియోగించుకున్నారు. నల్లగొండ, సూర్యాపేట కలెక్టర్లు దాసరి హరి చందన, ఎస్. వెంకట్రావులు తమ ఓటు హక్కును జిల్లా కేంద్రాల్లో వినియోగించుకున్నారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి పట్టణంలో ఓటు వేశారు. తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్లగొండ లోక్‌సభ బీజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ఓటు వేశారు. తుంగతుర్తిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాడి సైదులు, నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం, దేవరకొండలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెద్దపూర, పిఏ పల్లిలో పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఓటింగ్ సరళిని పరిశీలించారు. మిర్యాలగూడలో పోలింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పూర్ణచందర్ పరిశీలించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీబీనగర్‌లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పలువురు జడ్పిటీసిలు, ఎంపీపీలు, ఎంపిటీసులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేటలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఓటు హక్కును వినయోగించుకోగా, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి నేరేడుచర్ల, హుజూర్‌నగర్‌లో పోలింగ్ బూతులను పరిశీలించి ఓటింగ్ సరళని తెలుసుకున్నారు. తిరుమలగిరిలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. పోలింగ్ సమయం ముగియగానే బ్యాలెట్ బాక్స్‌లను సేల్ చేసి ఎస్కార్ట్ సాయంతో నల్లగొండలోని స్ట్రాంగ్ రూములకు తరలించారు. గట్టి పోలీసు బందోబస్తు నడుమ బ్యాలెట్ బాక్స్‌లను తరలించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారము పోలింగ్ నిర్వహించారు. బ్యాలెట్ పేప్ల కావడంతో పోలింగ్ సమయానికి ప్రారంభమైంది. ఎక్కడ కూడా పోలింగ్ నిర్వహించారు. బ్యాలెట్ పేపర్లు కావడంతో పోలింగ్ సమయానికి ప్రారంభమైంది. ఎక్కడ కూడా పోలింగ్ ప్రారంభానికి జాప్యం జరిగిన దాఖలాలు లేవు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని అధికారులు ప్రకటించారు. ఏది ఏమైనప్పటికి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ సజావుగా ముగిసింది.

# ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

## ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం

### పోలింగ్ బాక్సులతో స్ట్రాంగ్ రూంలలో తిరుగుప్రయాణమైన ఎన్నికల సిబ్బంది












**భువనగిరి, ప్రభాతవార్త :** నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సోమవారం జరిగిన ఎన్నికలు యాదాద్రిజిల్లాలో ప్రశాంతంగా జరిగింది. యాదాద్రి జిల్లా పరిధిలోని చౌటుప్పల్ డివిజన్‌లో 15, భువనగిరి డివిజన్‌లో 22 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా .. వాటి పరిధిలో 34,080 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. సోమవారం జరిగిన పోలింగ్‌లో సుమారుగా 22,998 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిసింది. గుండాల మండలంలో 1154 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 877 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. రామన్నపేట మండలంలో 2597 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 2001 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజాపేట మండలంలో 990 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 749 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మోటకొండూర్ మండలంలో 1054 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 828 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మోత్కూరు మండలం 1496 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 1192 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆలేరు మండలంలో 21.21 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 1621 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. తుర్కపల్లి మండలంలో 962 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 819 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా ... మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న తన ఓటు హక్కును తుర్కపల్లి మండలంలో వినియోగించుకున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సీపీయం అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.డీ.జహంగీర్ రామన్నపేట మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన వివిధ శాఖల అదికారులు, ప్రజాప్రతినిధులు ఆయా మండలాల పరిధిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు. మధ్యాహ్నం వరకు పోలింగ్ సరళి మందకోడిగా జరిగిన సాయంత్రానికి ఊపందుకోవడంతో సుమారుగా 70 శాతం పై చిలుకు పోలింగ్ నమోదు అయింది. పోలింగ్ బాక్స్‌లను ఎన్నికల సిబ్బంది పోలీసు బందోబస్తు మధ్య ప్రత్యేక వాహనంలో స్ట్రాంగ్ రూంకు తరలించారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక






*హాలియా, ప్రభాతవార్త, మే 27:*
నాగార్జునసాగర్‌నియోజకవర్గంలోసోమవారం నిర్వహించిన వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాతంగా జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టభదులు తమ ఓటు హక్కును సాఫీగా వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ఉదయం 8 గంటలకు ప్రారంభం కాగా 9 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరారు. సాయంత్రం 4 గంటల లోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారందరీని ఓటు వేసేందుకు అధికారులు అనుమతించారు. ఉదయం కొంత మందకొడిగా సాగినా మధ్యాహ్నం తర్వాత పుంజుకుంది. అనుముల మండల మండల వ్యాప్తంగా మొత్తం 2200 మంది ఓటర్లు ఉండగా 1623 మంది పట్టభధ్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 530 పోలింగ్ కేంద్రంలో 1230 ఓటర్లకు గాను 917 ఓట్లు నమోదు కాగా అందులో పురుషులు 593, మహిళలు 324, 531వ పోలింగ్ కేంద్రంలో 970 ఓట్లకు గానవు 706 ఓట్లు నమోదు కాగా అందులో పురుషులు 496, మహిళలు 210 పోల్ కాగా అనుముల మండల వ్యాప్తంగా 73.77 శాతం పోలింగ్ నమోదైంది. హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌తో పాటు అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం దంపతులు, నల్లగొండ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు





### కేంద్రాలకు తరలి వెళ్లిన సామాగ్రి, సిబ్బంది

*చౌటుప్పల్, మే 27 ప్రభాతవార్త*
నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సోమవారం జరిగిన ఉప ఎన్నికలు చౌటుప్పల్‌లో ప్రశాంతగా ముగిశాయి. చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ కేంద్రంగా చౌటుప్పల్, నారాయణపురం, రామన్నపేట, వలిగొండ, భూదాన్‌పోచంపల్లి మండలాలకు సంబంధించిన 15 పోలింగ్ నిర్వాహణ కోసం 4 రూట్లను ఏర్పాటు చేసి ఎన్నికలను నిర్వహించారు. చౌటుప్పల్ మండలంలో పురుషులు 2184, మహిళలు 1670 మందితో కలిసి 3854 మంది ఓటర్లు కలిగి ఉండగా సోమవారం నిర్వహించిన పోలింగ్‌లో పురుషులు 1752, మహిళలు 1279 మంది మొత్తం 3031 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 78.64 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు తహశీల్దార్ హరిక్రిష్ణ తెలిపారు. కాగా జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్‌రెడ్డి సందర్శించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. అదే విధంగా చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షణలో సిఐ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును నిర్వహించారు. పోలింగ్ నిర్వహించిన చిన్నకొండూరు రోడ్డులో గల జెడ్పీ ఉన్నత పాఠశాల, బిసి కాలనీలోని ప్రాథమిక పాఠశాల పరిసర ప్రాంతాల్లో ఉదయం నుంచి ఎన్నికలు పూర్తి అయ్యేంత వరకు 144 సెక్షన్‌ను విధించి పోలింగ్ నిర్వహించారు.

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

*సంస్థాన్‌నారాయణపురం, మే 27 ప్రభాతవార్త*



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం నారాయణపురంలో ప్రశాంగా ముగిసింది. నారాయణపురంలో పురుషులు 1184, మహిళలు 713 మొత్తం 1897 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి ఉండగా, పురుషులు 939, మహిళలు 552 మొత్తం 1491 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 78.60 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తహశీల్దార్ తెలిపారు. కాగా నారాయణపురంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి దంపతులు, మాజీ సర్పంచు సికిలమెట్ల శ్రీహరిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ప్రశాతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

*బీబీనగర్, మే 27 ప్రభాతవార్త*



నల్లగొండ,వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సోమవారం బీబీనగర్ మండలంలో ప్రశాంగా ముగిశాయి. ఎన్నికల్లో మొత్తం 1954 మంది ఓటు హక్కు కలిగి ఉండగా 1574 మంది తమ ఓటు హక్కును వినియోగించుకుని 80.50 శాతం పోలింగ్ జరిగినట్లు తహశీలా ్దర్ శ్రీధర్ తెలిపారు. బీబీనగర్ పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, సందర్శించి ఓట్ల సరళిని తెలుసుకున్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాన్ని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డిలు వేర్వురుగా






## ఈదురు గాలులకు దెబ్బతిన్న కోళ్ల ఫారాలు

*చౌటుప్పల్, మే 27 ప్రభాతవార్త*





చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల ఈదురు గాలులతో కూడిన వర్షంకు ముత్యాల భూపాల్‌రెడ్డికి చెందిన కోళ్ల పారం పూ్తగా ధ్వంసమైంది. దీంతో కోళ్ల ఫారంలో ఉన్న కోళ్లు పూరి_ గా మృతి చెందాయి. దీంతో ఫౌల్ట్రీ రైతు తీవ్రంగా నష్టపోయాడని, ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి పరిహారం అందించి ఆదుకోవాలని పలువురు ఫౌల్ట్రీ రైతులు కోరారు.

## నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

- మైనర్లు వాహనాలు నడిపితే వారితోపాటు తల్లిదండ్రులకు కూడా మోటార్ వెహికల్ చట్టం ప్రకారం శిక్ష అర్హులు
- జాతీయ రహదారిపై భారీ వాహనాలు నిలపరాదు
- ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదు
- మోటార్ సైకిల్ పై త్రిపుల్ రైడింగ్ చేస్తే మోటార్ వెహికల్ చట్టం ప్రకారం శిక్ష అర్హులు
- ధనుంజయ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కొండమల్లేపల్లి

**గుర్రంపోడ్, మే 27, ప్రభాతవార్త:** వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా నడిపితే కఠిన చర్యలు తప్పవని ప్రతి రోజు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనల విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. వాహనదారులు తమ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్నారని అది చట్టరిత్యా నేరమని ఇకనైనా తమ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా ఉండాలని లేని యెడల వారిపై చట్టరిత్యా చర్యలు ఉంటాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తిరిగేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయబడుతాయి. హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలని, కొంతమంది నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతూ అనేక నేరాలకు పాల్పడుతున్నాడని అన్నారు. అలాగే ప్రతి వాహనానికినెంబర్ స్పష్టంగా కనిపించే విధంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని లేని యెడల ఎంవి యాక్ట్ కింద కేసులు నమోదు చేయబడుతాయని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే ఎంవి యాక్ట్ రూల్స్ ప్రకారం తల్లిదండ్రుల పైన కూడా కేసు నమోదు చేయబడుతుంది. ప్రజలందరూ రోడ్డు నియమనింబధనలు పాటించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా అందరూ సహకరించాలని కోరుకుంటున్నాము.

## ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

*హుజూర్‌నగర్‌రూరల్, మే 27 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురంలో ఒక మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. హుజూర్‌నగర్ ఏఎస్ఐ బలరాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆత్కూరి అనంతరావమ్మ (41) భర్త నుండి విడిపోయి కొన్ని సంవత్సరాలుగా గోపాలపురంలో కొడుకు గోపాలకృష్ణతో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుందని తెలిపారు. అయితే గత సంవత్సరం కొడుకు గోపాలకృష్ణ అనారోగ్యం కారణంగాతో ఆత్మ హత్య చేసుకోగా మనోవేదనకు గురైన ఆమె కొడుకు మరణం జీర్ణించుకోలేక శనివారం సాయంత్రం వేళ ఇంట్లో ఉన్న స్నానాల గదిలో ఉరివేసుకొని చనిపోయినట్లు చెల్లెలు రేగళ్ల రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సేవలు బరువై ... వసతులు కరువై ..

మొదటి పేజీ తరువాయి

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో అనేక గ్రామాలను నూతన గ్రామపంచాయతీలుగా ఇప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సదరు గ్రామపంచాయతీల్లో సైతం ఆరేండ్లు గడుస్తున్నా నూతన ఫీల్డ్ అసిస్టెంట్‌లను నియమించకపోవడంతో గతంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్‌లే రెండు, మూడు గ్రామాలలో విధులను నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. యాదాద్రి జిల్లా పరిధిలో 421 గ్రామపంచాయతీలు ఉండగా కేవలం 278 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. సుమారుగా 2,57,919 మంది కూలీలకు నిత్యం గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు నివారించి అందుబాటులనే ఉపాధి కల్పించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫీల్డ్ అసిస్టెంట్‌లు మండే ఎండలను సైతం లెక్కచేయకుండా కూలీలకు చేతినిండా పని కల్పిస్తున్నారు. ఇదిలా ఉండగా ఒక్కొక్క ఫీల్డ్ అసిస్టెంట్ రెండు, మూడు గ్రామాల్లో విధులు నిర్వహించడంతో పాటు ఉదయం, సాయంత్రం పని ప్రదేశంలోనే కూలీల హాజరు శాతం తీసుకోవడంతో పాటు పనిచేసిన కూలీలకు సకాలంలో కూలీల హాజరు శాతాన్ని మొబైల్‌లో పంపిస్తూ వేతనాలు అందేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇంతటి సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లకు కేవలం గౌరవ వేతనం కింద 11,250 చొప్పున చెల్లింపులు జరుగుతున్నాయి. నిత్యం రాజకీయ నేతల, స్థానిక ప్రజాప్రతినిధుల, అధికార యంత్రాంగం ఒత్తిళ్ల నడుమ విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ గోస మాత్రం తీర్చే నాథుడే కరువవ్వడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తీవ్ర గందరగోళ పరిస్థితుల నడుమ విధులు నిర్వహిస్తున్నారు. 2006 నుంచి విధుల్లో కొనసాగుతున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్న ఉద్యోగాన్ని వదిలి పెట్టుకోలేక ఒకవైపు మరో ఉద్యోగాన్ని వెత్తుకోలేక ఆర్థిక సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇదే పరిస్థితి నల్గొండ జిల్లా పరిధిలో 844 గ్రామపంచాయతీలు ఉండగా 513 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లు విధులు నిర్వహిస్తున్నారు. అదే సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఉండగా కేవలం 287 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. నిత్యం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ఉద్యోగ భద్రత కల్పించకపోవడంతో పాటు కనీసం వారి వేతనాలను మార్కెట్‌లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచకపోతుండడం పట్ల వారిపై ఆధారపడ్డ కుటుంబసభ్యులు దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వసతులు కరువై సేవలు బరువై నిత్యం కన్నీళ్ల పర్యంతం నడుమ కాలం వెళ్లదీస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ఉద్యోగ భద్రత కల్పించడంతో అదనపు పనిభారాన్ని తొలగించి చేతినిండా ఉపాధి కల్పిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లకు వేతనాలు ఏ మేరకు పెంచి అండగా నిలుస్తారో వేచి చూడాల్సిందే.

## మండలంలో 75.85 శాతం పోలింగ్

నడిగూడెం,మే27,(ప్రభాతవార్త):




మండల కేంద్రమైన నడిగూడెంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. స్థానిక ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఎండ తీవ్రత కారణంగా ఉదయాన్నే కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండు కేంద్రాల్లో 1313 మంది ఓటర్లకు గాను 996 మంది ఓటు హక్కును వినియోగించినట్లు, 75.85 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. మహిళలు 284 మంది, పురుషులు 712 మంది మొత్తం 996 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్‌లో పురుషుల శాతం అధికంగా నమోదైంది. 317 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. పోలింగ్ కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించారు. 100 మీటర్ల దూరం ఆంక్షలను అమలు చేశారు. ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు ఎస్సై అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం 4 గంటలలోపు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం బ్యాలెట్ బ్యాక్సులను సీజ్ చేసి స్ట్రాంగ్ రూమ్‌లకు గట్టి పోలీసు బందోబస్తు మధ్య తరలించారు.

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్

75 శాతం పోలింగ్ నమోదు
-పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్
-పోలీసుశాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు

పెద్దఅడిశర్లపల్లి,మే27,(ప్రభాతవార్త):



తెలంగాణలోని నల్లగొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రులు ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సోమవారం జరిగిన పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ఉమ్మడి పిఏపల్లి మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ ప్రశాంతమైన వాతావరణంలో ముగిసింది,ఉదయం నుంచి గ్రాడ్యుయేట్స్ పోలింగ్ కేంద్రాల దగ్గర బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, పిఏపల్లి,గుడిపల్లి మండలంలో మొత్తం 1286 మంది పట్టభద్రులు ఉన్నారు,గుడిపల్లి,పిఏపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు,పిఏపల్లి పోలింగ్ కేంద్రాన్నికి 889 మంది ఓటర్లను కేటాయించగా 658 మంది,గుడిపల్లి పోలింగ్ కేంద్రాన్నికి 397 మంది ఓటర్లను కేటాయించగా 305 మంది ఓటర్లు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు,మండలంలో రెండు కేంద్రాలలో మొత్తం 75శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు,ఉమ్మడి మండలంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు,పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గుడిపల్లి పోలీసుశాఖ ఎస్ఐ నర్సింహులు అధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు శ్రీనివాస్‌రావు, ఎంపిడివో ఎల్.చంద్రమౌళి.ఆర్ఐ కాంత్రి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో స్కావెంచర్‌లను నియమించాలి

నడిగూడెం,మే27, (ప్రభాతవార్త :

విద్యాసంవత్సరం మరో 15 రోజుల్లో ప్రారంభం కానున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో తొలగించిన స్కావెంజర్‌లను వెంటనే నియమించాలని పలువురు ఎస్ఎంసీ సభ్యులు కోరుతున్నారు. పారిశుద్ధ్య పనులు గ్రామపంచాయతీ కార్మికులకు అప్పజెప్పడంతో పనిభారం కారణంగా పూర్తి స్థాయిలో న్యాయం జరగడం లేదన్నారు. పలు సందర్భాల్లో కూలీ మనుషులతో పారిశుద్ధ్య పనులను ఉపాధ్యాయులే చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గత మూడేండ్లుగా పాఠశాలల్లో స్కావెంచర్‌లు లేకపోవడంతో గ్రామపంచాయతీ కార్మికులే పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తుతున్నందున తొలగించిన స్కావెంచర్‌లను తిరిగి నియమించాలని ఎస్ఎంసీ కమిటీ సభ్యులు కోరుతున్నారు. లేనిపక్షంలో పాఠశాల ఆవరణల్లో పారిశుద్ధ్యం పేరుకుపోయే అవకాశాలు లేకపోలేదు. గత రెండు, మూడు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పరిశీలన

బీబీనగర్, మే 27 (ప్రభాతవార్త

బీబీనగర్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాల ద్వారా జరుగుతున్న పనులను సోమవారం జెడ్పీ సిఇఓ శోభారాని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తదితరులున్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే :రమావత్ రవిందర్‌కుమార్

పెద్దఅడిశర్లపల్లి,మే27,(ప్రభాతవార్త):



దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని ఉమ్మడి పిఏపల్లి మండలంలోని జరుగుతున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సరళిని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రమావత్ రవిందర్‌కుమార్ పరిశీలించడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ,వరంగల్,ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులు కోరారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్గూరి వల్లపురెడ్డి,నాయకులు అంజిరెడ్డి,ముత్యంరావు,బొడ్డుపల్లి మహేందర్,మాద సుదాకర్‌గౌడ్,నరేందర్, రవి,అనిల్ తదితరులు పాల్గొన్నారు

## రుక్మిణమ్మ మృతికి ఎమ్మెల్యే వేముల నివాళి


చిట్యాల రూరల్, మే 27, (ప్రభాతవార్త):



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పంతంగి రంగారావు మాతృమూర్తి పంతంగి రుక్మిణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్ కుమార్‌లు హాజరై ఆమె చిత్రపటం వద్ద పూలు వేసి అంజలి ఘటించారు. మృతురాలి కుమారులు పంతంగి రంగారావు, విఠల్‌రావు, మనుమడు పంతంగి శ్రీకాంత్‌లను పరామర్శించి మనోధైర్యాన్నిచ్చి, సానుభూతి తెలిపారు. ఆయన వెంట గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్‌గౌడ్, సీనియర్ నాయకులు బండ కిష్టయ్య, దుబ్బ కుమారస్వామి, గోపగోని నర్సింహ, దోర్నాల రామచంద్రం, చెరుకు స్వామి, వరకాంతం అంజిరెడ్డి, రాచకొండ శ్రీనివాస్, బొడిగె బాలరాజు, దొంతరబోయిన శ్రీకాంత్, బుస్సు శ్రీనివాస్, మిద్దెల మధు, బడే రవి, కాసర్ల రాజు, బొడిగె రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

చిలుకూరు, మే 27 (ప్రభాతవార్త :



నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన పోలింగ్ 73,49 శాతం పోలింగ్ జరిగింది. మండలవ్యాప్తంగా నాలుగు పోలింగ్ బూత్‌లలో 2207 మంది ఓటర్లు ఉండగా 1622 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలకేంద్రానికి చెందిన 75 సంవత్సరాల వయస్సు గల సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డా వెంకటయ్య పోలింగ్ బూత్‌లో మొట్టమొదటగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుండే ఓటర్లు బార్లు తీరారు. కోదాడ ఆర్‌డివో సూర్యనారాయణ ఎన్నికలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ధృవకుమార్, ఎంపిడివోగి రాబాబు, ఎస్ఐ నరేష్, ఆర్ఐవోలు సీతయ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్







– ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

నల్లగొండ అర్బన్, మే 27, ప్రభాతవార్త :

నల్లగొండ – ఖమ్మం – వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సోమవారం ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్‌లో పాల్గొనేందుకు పట్ట భద్రులు పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రుదు క్యూ లైన్‌లో ఉండి ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కేంద్రంలో పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ స్టేషన్ నెంబర్ 543, ఆల్ఫా బాలికల జూనియర్ కళాశాలలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బ గోని, రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, సీనియర్ నాయకులు విద్యాసాగర్ రెడ్డి జిల్లా నాయకులు ఉన్నారు. గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి తన ఓటు హక్కును నల్లగొండ పట్టణములోని ఆల్ఫా బాలికల కళాశాల, రామగిరి నందు వినియోగించుకున్నారు. స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన అశోక్ కుమార్ గౌడ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# కట్టంగూర్‌లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, మే 27,ప్రభాతవార్త

వరంగల్,ఖమ్మం, నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల స్థానానికి సోమవారం జరిగిన ఉప ఎన్నికలు కట్టంగూర్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు బూతులలో మొత్తం 1874మంది ఓటర్లకు గాను 1360 మంది ఓటర్లు తమ ఓట హక్కును వినియోగించుకోగా 72.40శాతం ఓటింగ్ నమోదైనట్లు మండల తహాశీల్దాయర్ గుగులోతు ప్రసాద్ వెల్లడించారు. పోలింగ్ బూత్ నెంబర్ 570లో 9314మంది ఓట్లకు గాను 673 మంది ఓటుహక్కును వినియోగించుకోగా అందులో 469మంది పురుషులు, 204 మంది మహిళలు ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా పోలింగ్ బూత్‌నెంబర్ 571లో 943ఓట్లకు గాను 687 ఓట్లు పోలయ్యాయి. అందులో 467 మంది పురుషులు, 220 మంది మహిళలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 72.40శాతం పోలింగ్ నమోదు కావడం జరిగిందని మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ వివరించారు. కాగా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ నన్నెపంగ శ్రీను ఆధ్వర్యంలో గట్టిబందోబస్తును ఏర్పాటుచేశారు. ఓటింగ్ ప్రశాంతంగా ముగియడంతో రెవెన్యూ, పోలీస్



సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఎన్నికల్లో డిఈఈ కరుణాసాగర్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిరిగిరి కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్,పోలీస్ సిబ్బంది ప్రశాంతంగా నిర్వహించడానికి పర్యవేక్షించారు.

**ఓటింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే వీరేశం...**

కాగా కట్టంగూర్ మండలకేంద్రంలో జరుగుతున్న శాసనమండలి ఎన్నికలను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పరిశీలించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులతో ఓటింగ్ సరళిని గురించి అడిగి తెలుసుకుని పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం వెంట మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి 2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్, మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మిట్టపల్లి శివ, గట్టిగొర్ల సత్తయ్య,ఐతగోని నర్సింహ, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, ముక్కాముల శేఖర్, బండారు కృష్ణ, మేడి విజయ్, కాపుగంటి గోపి, యర్కల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

డిండి, మే 27,ప్రభాతవార్త

డిండి మండలకేంద్రంలో జరిగిన వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం మండలవ్యాప్తంగా 1432 ఓట్లకు గాను 973 ఓట్లు పోలై 67.95శాతం నమోదు అయినట్లు మండల తహాశీల్దార్ వెల్లడించారు. ఎలాంటి ఘర్షణలేకుండా ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించేందుకు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. ఎన్నికల సరళిని ఆయా పార్టీల నేతలు పర్యవేక్షించారు.

**ఎన్నికల సరళిన పరిశీలించిన ఎమ్మెల్యే బాలునాయక్...**

నియోజకవర్గ పరిధిలోని డిండి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల వద్ద పోలింగ్ సరళని మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలతో కలసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పరవ వ్యేక్షించారు. ఈ సందర్భంగా ఓటింగ్‌పై పార్టీ శ్రేణులను అడిగి తెలుసు కున్నారు. ఎమ్మెల్యే వెంట మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, తూమ్ నాగార్జునరెడ్డి, బుచ్చిరెడ్డి, శేఖర్‌రెడ్డి,దొంతినేని యాదగిరిరావు, విజేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బీముడు,పున్న దినేష్,గడ్డమీది సాయి, గుర్రం రాములు, మైనుద్దీన్, పోశాల్ తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే ఇంపాక్ట్ ఫౌండేషన్ లక్ష్యం

– ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్



**నల్లగొండ అర్బన్, మే 27, ప్రభాతవార్త:** విద్యార్థులను, యువతను ఉన్నత లక్ష్యం వైపు చేర్చడానికి వారికి మోటివేషనల్ స్పీకర్స్ మాటలు వారికి ఎంతో స్ఫూర్తిని కలిగిస్తాయని ఇంపాక్ట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్ అన్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ లోని ఒక ప్రైవేటు హోటల్లో జరిగిన వర్క్ షాప్‌లో 30 మందికి మోటివేషనల్ స్పీకర్ అండ్ ట్రైనర్‌గా శిక్షణ అందించడం జరిగింది. ఈ శిక్షణలో వ్యక్తిత్వ వికాసం మరియు పబ్లిక్ స్పీకింగ్ మరియు ఉపయోగకరమైన వివిధ అంశాల పైన సెషన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం సక్సెస్ ఫుల్‌గా ట్రెయిన్ ద ట్రైనర్ కోర్స్ పూర్తి చేసిన 30 మందికి లయన్ మదన్ మోహన్ పాల్గొని ఫౌండేషన్ సర్టిఫికేట్స్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంపాక్ట్ ఫౌండేషన్ అందించే ఇలాంటి ఉచిత శిక్షణలు చాలా ఉపయోగకరమని, ఇంపాక్ట్ ఫౌండేషన్ సమాజానికి అధ్భుతమైన సేవ అందిస్తుందని కొనియాడారు.

# ఇరువురి కుటుంబాల మధ్య ఘర్షణ

ఒకరికి గాయాలు

డిండి, మే 27,ప్రభాతవార్త



రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో ఓమహిళకు గాయా లయ్యాయి. ఈఘటన ఆదివారం డిండి పట్టణంలో జరిగింది. వివరాలు డిండి పట్టణ కేంద్రానికి చెందిన కొప్పునూరి పర్వతాలు తనకున్న పాత ఇంటిని నెల రోజుల క్రితం కూల్చివేసి నూతన ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఈక్రమంలో పర్వతాలు గ్రామ పంచాయతీ రికార్డులో తమ పేరు మీద ఉన్నదాని కన్నా ఎక్కువ గ్రామకంఠం భూమి ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టడంతో వీధి రోడ్డు తక్కువ అవుతుందని కటికర్ల సుధా కర్, నారమ్మ కుటుంబ సభ్యులు పర్వతాలును నిలదీశారు. ఈ క్రమంలో ఆదివారం ఇరు కుటుంబాల మధ్య మాటామాటా పెరిగి ఒకరిపై ఒకరు కంకర రాళ్లు విసురుకున్నారు. ఈదాడిలో కటికర్ల నారమ్మ తలకు తీవ్రగాయం కావడంతో స్థానిక పీహెచ్సీకి తరలించారు. ఇరువురు స్థానిక పోలీస్‌స్టేషన్లో ఒకరిపై కటికర్ల నారమ్మ ఒకరు ఫిర్యాదు చేసుకున్నట్లు తెలిసింది. ఈఘటనపై డిండి గ్రామ పంచాయతీ కార్యదర్శి జంగయ్యను వివరణ కోరగా.. పర్వతాలు నిర్మాణం చేపడుతున్న ఇంటికి ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని, గ్రామకంఠం భూమి ఆక్రమించినట్లు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పేర్కొన్నారు.

# ఓటుహక్కును వినియోగించుకున్న గొంగిడి మనోహర్‌రెడ్డి



**డిండి, మే 27,ప్రభాతవార్త** బిజెపి రాష్ట్ర ఉపాధ్యఉలు గొంగిడి మనోహర్‌రెడ్డి వరంగల్, ఖమ్మం, నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా డిండి తన ఓటుహక్కును కుటుంబ సమేతంగా డిండి మండలకేంద్రంలో ఓటుహక్కును వినయోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఓటింగ్ సరళి పార్టీ శ్రేణుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

**చింతపల్లి,27,మే,(ప్రభాతవార్త):**
చింతపల్లి మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఖమ్మం,నల్లగొండ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సోమవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణలో పోలింగ్ నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు పకడ్బంధీగా చర్యలు తీసుకున్నారు. మండలంలో 1465 మంది ఓటర్లు ఉండగా,1169మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ,పోలింగ్ 78.83 శాతంగా నమోదు అయి నట్లు ఎమ్మార్వో విజయకుమార్ తెలిపారు. పోలింగ్ సరళిని ఆర్డీవో రాములు నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జూన్ 5వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ జరుగుతుంది.ఈ ఎన్నిక మరిలో కాంగ్రెస్‌నుంచి తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్),బిఆర్ఎస్ నుంచి రాకేష్‌రెడ్డి,బిజెపి నుంచి ప్రేమేందర్‌రెడ్డి ఉన్నారు.మొత్తంగా 52 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల బరిలో నిలిచారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను నల్లగొండ స్ట్రాంగ్ రూమ్‌కు అధికారులు తరలించారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

**దేవరకొండ డివిజన్ వ్యాప్తంగా 73.58శాతం ఓట్లు పోల్**

**దేవరకొండ, మే 27, (ప్రభాతవార్త):**



రాష్ట్రంలో సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా దేవరకొండ డివిజన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. అయితే ఉదయం 8 గంటలకే పట్టభద్రుల ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉత్సాహంగా తరలివచ్చారు. ఉదయం కొంత మందకోడిగా ప్రారంభమైన పోలింగ్ క్రమక్రమంగా ఊపందుకుంది. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ సరళి ముగిసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. దేవరకొండ డివిజన్‌లో 9 మండలాల్లో మొత్తం 11626 ఓటర్లకు గాను 8554 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ పట్టభద్రుల ఓట్లల్లో డివిజన్‌లో 73.58శాతం కోట్లు పోల్ అయ్యాయి. ఇందులో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీతోపాటు మండలంలో 3179 ఓట్లకు గాను 2306 పోల్ అయ్యాయి. చందంపేట మండలంలో 1022కి 772, చింతపల్లి మండలంలో 1486కి 1169, గుండ్లపల్లి (డిండి) మండలంలో 1432కి 973, కొండమల్లేపల్లి మండలంలో 1156 కి 836, పిఏ పల్లి మండలంలో 889కి 658, గుడిపల్లి మండలంలో 397కి 305, నేరేడుగొమ్ము మండలంలో 639కి 446, గుర్రంపోడ్ మండలంలో 1426కి 1089 పోల్ కాబడ్డాయి. మొత్తంపై దేవరకొండ డివిజన్‌లోని 9 మండలాలలో మొత్తం 11626 ఓట్లగాను 8554 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో డివిజన్‌లో 8063 పురుషుల ఓటర్లకు 6057 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, 3563 మహిళ ఓటర్లకు 2497 మంది ఓట్లు వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అయితే పురుషులు 2006, మహిళలు 1066, మొత్తం 3072 మంది ఓటర్లు ఓటుకు దూరం కాబడ్డారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి గిరిబాబు, ఆర్డీవో శ్రీరాములు పర్యవేక్షణలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**...కౌండిన్య అసోసియేషన్ ట్రస్ట్**

**చింతపల్లి,27,మే,(ప్రభాతవార్త):**
చింతపల్లి మండలంలోని చాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు జినుకుంట్ల వెంకటయ్య ఇటీవల తాటిచెట్టు పైనుండి పడి మృతి చెందగా,అతడిది పేద కుటుంబం కావడంతో మృతుడు వెంకటయ్య కుటుంబ వివరాలు కెజికెఎస్ సుదాకర్ గౌడ్ ద్వారా తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ సభ్యులు 20వేల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు చేసి కాగా సంస్థ స్థానిక వాలంటీర్లు నాతి గణేష్, కెజికెఎస్ రంగారెడ్డిగౌడ్,గ్రామ సర్పంచ్ జంగయ్య బోలగోని చేతులమీదుగా మృతుని తల్లి జినుకుంట్ల సత్తమ్మకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కేశగోని సుధాకర్,మద్దెల శ్రీను, మామిడి ముత్యాలు, బోలగోని బిచ్చయ్య, వెంకన్న తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు.ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేసి కానా సంస్థను గ్రామ ప్రజలు అభినందించారు.



# ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

**నార్కట్‌పల్లిలో 74 శాతం పోలైన ఓట్లు**

**ఓటు హక్కు వినియోగించుకోడానికి బారులు తీరిన పట్టభద్రులు**

**నార్కట్‌పల్లి, మే 27 (ప్రభాతవార్త)**
నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది.నార్కట్‌పల్లి మండలంలో మొత్తం 2327 ఓట్లకు గాను 1729 ఓట్లు పోలయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.566,565 పోలింగ్ స్టేషన్లలో నిర్వహించిన పోలింగ్‌లో 1438 పురుషులకు గాను 1087 ఓట్లు, 859 మహిళల ఓట్లకు గాను 642 ఓట్లు పోలయ్యాయని ఆయన తెలిపారు.ఉదయం నుండే ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోడానికి బారులు తీరారు.కాగా వేసవి కాలం దృష్ట్యా టెంట్లు, మంచి నీటి సదుపాయం కల్పించి ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చేశారు.కాగా ఓటరు స్లిప్పులలో ఇచ్చిన పోలింగ్ స్టేషన్ పేరు తెలుగులో 4వ తరగతి, ఇంగ్లిషులో 5వ తరగతి అని ఇవ్వడం వల్ల ఓటర్లు కొంత గందరగోళానికి గురయ్యారు.ఎంతో సమయం క్యూలో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకోడానికి వెళ్ళగా అక్కడ తమ ఓటు లేదని పక్క స్టేషన్లో ఉందని తెలుపగా మళ్ళీ అక్కడ వెళ్ళి వరుసలో నిలబడి ఓటు వేయడం వల్ల కొంత సమయం వృధా అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఓటరు స్లిప్పులో పోలింగ్ స్టేషన్ సంఖ్య కాకుండా పోలింగ్ జరుగు గదిని చూడడం వల్ల ఇంత గందరగోళం ఏర్పడింది కానీ అధికారులు ఇటువంటి తప్పులు మళ్ళీ దొర్లకుండా చూడాలని ఓటర్లు కోరారు.పోలింగ్ ఆసాంతం ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన పోలీసు సిబ్బందికి అధికారులకు, ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.






## ముగిసిన పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్

**మర్రిగూడ,27,మే,(ప్రభాతవార్త):**
మండల వ్యాప్తంగా 1384 పట్టభద్రుల ఓటర్లకుగాను 76.01శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మర్రిగూడ మండల కేంద్రంలోని మోడల్ (ఆదర్శ) పాఠశాలలో ఏర్పాటు చేసిన 2 పోలింగ్ బూతులు 583,584లలో 1052 ఓట్లు పోలయ్యాయి. పురుషుల ఓటర్లు 726, మహిళలు 326 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న పల్లె రవికుమార్‌గౌడ్ దంపతులు

**చండూరు,27,మే,(ప్రభాతవార్త):**



నల్లగొండ, ఖమ్మం ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ వారి సతీమణి పల్లె కళ్యాణిలు చండూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. ప్రజాస్వామ్యంలో పట్టభద్రు లంతాంతా ఓటుహక్కును వినియోగించు కోవాలని సూచించారు.

## చండూరులో 74.89శాతం పోలింగ్ నమోదు

**చండూరు,27,మే,(ప్రభాతవార్త):**
నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికల్లో భాగంగా మునుగోడు నియోజకవర్గం చండూరు మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం ఓటర్లు 2472 కాగా, చండూరు మున్సిపాలిటీ పరిధిలో 1802 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా చండూరులో 74.89శాతం పోలింగ్ నమోదు అయినట్లు రెవెన్యూ డివిజన్ అధికారి సుబ్రమణ్యం తెలిపారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఓటింగ్ మందకొడిగా జరిగినా , అనంతరం సాయంత్రం వరకు అధిక శాతం ఓటింగ్ నమోదు జరిగింది.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన వారు

**-భార్య మృతి భర్తకు తీవ్ర గాయాలు**





**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనానికి కారు ఢీకొన్న ప్రమాదంలో మహిళ అక్కడికి అక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని అనాజిపురం వద్ద సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పచ్చర్ల బోడు తండాకు చెందిన బానోతు బిక్కు నాయక్ భార్య పద్మ(45), కుమార్తె శ్రీవిద్యతో కలిసి తండా నుంచి అనాజిపురం మీదుగా భువనగిరికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అనాజిపురం గ్రామ సమీపంలో ఇదే వైపుగా అతివేగంగా అజాగ్రత్తగా వస్తున్న కారు ఢీకొట్టడంతో పద్మ అక్కడికక్కడే మృతి చెందగా బానోతు బిక్కు, చిన్నారి శ్రీ విద్యకు గాయాలు కాగా స్థానికులు భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాల పాలైన బిక్కును మెరుగైన చికిత్స నిమిత్తము సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## కుక్కల దాడిలో గొర్రెలు మృతి

- 30 గొర్రెలు మృతి, 12 గొర్రెలకు గాయాలు



**చిట్యాల రూరల్, మే 27, ప్రభాతవార్త:** గొర్రెల మందపై వీధి కుక్కల దాడి చేసి సుమారు 30 గొర్రెలను చంపివేసిన ఘనట చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు ఈరటి మల్లేష్ ఆదివారం సాయంత్రం తన వ్యవసాయ బావి వద్దనున్న కొట్టంలో గొర్రెలను ఉంచి ఇంటికి వచ్చాడు. ఆయన బంధువుల ఇంటికి వెళ్లిపోవడంతో గొర్రెల మంద వద్ద ఎవరూ కాపలాలేరు. దీంతో ఆ గొర్రెల మందపై రాత్రి వీధి కుక్కలు దాడి చేయగా సుమారు 30 గొర్రెలు మృతిచెందాయని, మరో 12 గొర్రెలు తీవ్రంగా గాయాలయ్యాయి. సోమవారం ఉదయం మల్లేష్ గొర్రెల కొట్టం వద్ద వెళ్ళేసరికి జరిగిన ఉదంతాన్ని చూసి బాధితుడు బోరున విలపించాడు. పశువైద్య, రెవిన్యూ అధికారులకు సమాచారం అందించారు. మృత్యువాత పడిన గొర్రెల విలువ సుమారు రూ. 2లక్షలకు పైగా ఉంటుందని తెలిపారు. గొర్రెలను పెంపకం పైననే కుటుంబం ఆధారపడి జీవిస్తున్నామని, గొర్రెలు చనిపోవడంతో తనకు తీవ్ర నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు మల్లేష్ కోరారు.

## ఐఐఎంలో సీటు సాధించిన భావనకు ఘన సన్మానం

చిట్యాల రూరల్, మే 27, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన యాకారి యాదయ్య ఉమ దంపతుల కుమార్తె యాకారి భావన ఎంబిఏ కోర్సులో చేరేందుకుగాను ప్రభుత్వం నిర్వహించిన క్యాట్ - 2023 ప్రవేశ పరీక్షలో 78.8శాతం మార్కులను సాధించి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కాశీపూర్ కుందేశ్వరి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో అర్హత సాధించింది. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ అన్నెబోయిన సూర్యతేజ, జనతా ఆర్గనైజేషన్ సభ్యులతో కలిసి ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. భావన బిబి నగర్‌లోని సాంఘీక సంక్షేమ సైనిక శిక్షణ మహిళ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసింది. వెంటనే క్యాట్ పరీక్ష రాసి ఐఐఎంకు ఎంపికైంది. అంతేకాకుండా ఆమె ఎఎఫ్‌సిఎటి (ఎయిర్‌ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్ట్ ) 2024 పరీక్షలోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వూకి అర్హత సాధించిందని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భావనను ఆదర్శంగా తీసుకొని యువత ఉన్నత చదువులలో రాణించి బంగారు భవిష్యత్తును ఏర్పరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనతా ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు నమ్ముల లోకేష్, సభ్యులు నమ్ముల నవీన్, మలిగే సందీప్, అంతటి సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే

**చిట్యాల, మే 27, ప్రభాతవార్త:** వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా చిట్యాల మండలంలో జరుగుతున్న పోలింగ్ సరళిని సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ నాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడల ఆదిమల్లయ్య, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, కొలను వెంకటేష్, ఆవుల ఐలయ్య, పొన్నం లక్ష్మయ్య, కందటి రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## కేతేపల్లిలో పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే వేముల

కేతేపల్లి, మే 27, ప్రభాతవార్త:



వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా కేతేపల్లి మండలంలో జరుగుతున్న పోలింగ్ సరళిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బూత్‌లను సందర్శించి ఓటింగ్ సరళిని తెలుసుకొని అక్కడ ఉన్న పార్టీ నాయకులను, కార్యకర్తలను కలిసి తగు సూచనలు చేశారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో 77శాతం ఓటు నమోదు

రామన్నపేట, మే27 ప్రభాతవార్త



సోమవారం జరిగిన పట్టభద్రుల ఉప ఎన్నికల్లో మండలంలో 2597 ఓట్లు పోలింగ్ కాగా 2001 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు.మొత్తం మీద 77.05 శాతం ఓట్లు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## పట్టభద్రులను ప్రలోభపరుస్తున్న కాంగ్రెస్ నాయకులు

అడ్డుపడ్డ స్వతంత్ర్య అభ్యర్థిపై దాడి

**నార్కట్‌పల్లి, మే 27 ప్రభాతవార్త** సోమవారం జరిగిన నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నాయకులు పట్టభద్రులను ప్రలోభపరుస్తున్నారనే



సమాచారంతో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ గౌడ్ పట్టభద్రులకు డబ్బులు పంచే చోటుకు వెళ్ళి అడ్డుకునేందుకు ప్రయత్నించగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆయనపై దాడి చేసి మొబైల్ ఫోన్ పగలగొట్టడంతో పాటు తలపైన కూడా బలంగా కొట్టారని నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్ళగా అక్కడ ఆయన గంటసేపు ధర్నా నిర్వహించిన పోలీసులు స్పందించలేదని, కాంగ్రెస్ కు అనుకూలంగా పోలీసులు వ్యవహరించారని ఆయన ఆరోపించారు.తప్పు చేస్తున్నారని వాదించినందుకే తనపై దాడి చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న యువత

నార్కట్‌పల్లి, మే 27 ప్రభాతవార్త

నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా మండలంలోని పట్టభద్రులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోడానికి బారులు తీరారు.నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి ఉదయం నుండే ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.యువత అత్యధికంగా తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.తమ సమస్యల పరిష్కారానికి ఒక ప్రతినిధిని ఎన్నుకునే అవకాశాన్ని సద్వినియోగజరుచుకోడానికి ఓటర్లు అందరూ కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఓటుహక్కును వినియోగించుకోడానికి పురుషులకన్నా మహిళలు ఎంతో ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు.చంటి పిల్లల తల్లులు కూడా ఎండను కూడా లెక్కచేయకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అటు వయసు మళ్ళిన వారు కూడా యువతతో పోటీ పడుతూ ఓటింగ్‌లో పాల్గొన్నారు.తాము ఎంతో కష్టపడి సంపాదించి డిగ్రీ పట్టాకు గుర్తింపు గా వచ్చిన ఓటు హక్కును ప్రతి సారి వినియోగించుకున్నామని ఇది తమకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని ఓటర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.మండలంలోపి వలు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.




## కేతేపల్లిలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

కేతేపల్లి, మే 27,ప్రభాతవార్త:



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ కేతేపల్లి మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసింది. కేతేపల్లి మండలంలో 1465 మంది ఓటర్లు వుండగా 1054 మంది ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారని కేతేపల్లి యంపిడవో బి. శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్‌లో రెండు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశామని 563 బూత్‌లో 333 మంది పురుషులు, 159 మంది మహిళలు మొత్తం 492 మంది, 564 బూత్‌లో 383 మంది పురుషులు, 179 మహిళలు తమ ఓటును వినియోగించుకున్నారని 68శాతం పోలింగ్ నమోదు అయ్యిందని ఆయన వివరించారు. కేతేపల్లి యస్.ఐ శివతేజ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో బ్యాగులకు, సెల్‌ఫోన్‌లకు ప్రత్యేక కౌంటర్

కేతేపల్లి, మే 27,ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కేతేపల్లి మండల కేంద్రంలో పోలింగ్ కేంద్ర వద్ద బ్యాగులకు, సెల్‌ఫోన్‌లకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. ఓటును వినియోగించుకునేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుండి, పట్టణాల నుండి వచ్చేవారి కోసం ఈ కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని కేతేపల్లి గ్రామ కార్యదర్శి వెంకన్న తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. బ్యాగులకు సెల్‌ఫోన్ల కౌంటర్ ఏర్పాటు చేయడం పట్ల ఓటు వేయడానికి వచ్చిన పట్టభద్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

**చిట్యాల, మే27, ప్రభాతవార్త:** వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది. చిట్యాల మండలంలో మొత్తం 3025 ఓటర్లు ఉండగా సోమవారం జరిగిన ఎన్నికల్లో 2326 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ బూత్‌లలో ఈ ఎన్నికను నిర్వహించారు. ఎస్ఐ సైదాబాద్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. పలు పార్టీల నాయకులు తమ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.



# పోలింగ్ ప్రశాంతం



పీఏ పల్లి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని జేసి జె శ్రీనివాస్ సందర్శించారు






పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్సై సైదా బాబు



తుర్కపల్లి మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అతని భార్య మమతలక్ష్మి.



జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఓటు హక్కు వినియోగించుకున్న దృశ్యం



మిర్యాలగూడ పట్టణంలోని ఒకలవాడ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పూర్ణచందర్



రామన్నపేటలో ఓటు వినియోగించుకోవడానికి నిలబడిన పట్టభద్రులు








చిట్యాల లో ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం బారులు తీరిన పట్టభద్రులు



పోలింగ్ కేంద్రాన్ని తాసిల్దార్ ఆంజనేయులు పరిశీలించారు



ఆలేరు మున్సిపల్ కేంద్రం లో పోలింగ్ బూత్ లో బారులు తీరిన పట్టబద్రుల ఓటర్లు....







పోలింగ్ బూతుల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న చండూరు ఎస్సై ఉప్పు సురేష్



నేరేడుచర్లలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎండిఓ సోమ సుందర్ రెడ్డి



సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్న దృశ్యం










పెన్ పహాడ్ మండలంలో పోలింగ్ సరళిని పరిశీలించిన సీఐ సురేందర్ రెడ్డి, ఎస్సై రవీందర్




నేరేడుచర్ల పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు



బీబీనగర్ పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన పట్టబద్రుల ఓటర్లు




యాదగిరిగుట్ట మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న పట్టభద్రులు పోలింగ్ బూతుల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు...




పెన్ పహాడ్‌లో బారులు తీరిన ఓటర్లు

# ప్రశాంతంగా ముసిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు

### మిర్యాలగూడ డివిజన్‌లో 73.22శాతం పోలింగ్ నమోదు

*మిర్యాలగూడ, మే 27 ప్రభాతవార్త*



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించి సోమవారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోజరిగిన ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముసిగింది. ఉదయం మందకొడిగా ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ మధ్యాహ్నానికిఊపందుకుంది. పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు గంటపాటు వేచి ఉన్నారు. సాయంత్రం 4గంటల వరకు 64.58శాతంపోలింగ్ నమోదు కాగా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో మొత్తం 24320 మంది ఓటర్లుగా నమోదు అయ్యారు. వీరిలో సోమవారం 17806 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 73.22శాతం పోలింగ్ నమోదు కాగా, పురుషులు-11652 మంది, మహిళలు -6154 మంది ఓట్లు వేసినట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. పట్టణంలోని బకాల్‌వాడ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు పరిశీలించారు. అయన వెంట తహశీల్దార్ హరిబాబు, కమిషనర్ యూసూఫ్‌లున్నారు. అదే విధంగా పోలింగ్ సరళిని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు పరిశీలించారు. వారి వెంట నల్లగొండ రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్‌లున్నారు. అదే విధంగా టిడిపి కేంద్ర క్రమశిక్షణ కమిటి సభ్యులు,మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు, ఎన్‌బిఆర్‌ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థలు ఓటుహక్కును వినియోగించుకున్నారు.అదే విధంగా సంగారెడ్డి జిల్లా









కొండాపూర్ మండలంలో ఎంపిడిఓగా పనిచేస్తున్న మిర్యాలగూడ పట్టణానికి చెందిన గార్లపాటి జ్యోతిలక్ష్మి తాను విద్యానభ్యసించిన నాగార్జున డిగ్రీకళాశాలలో ఎమ్మెల్సీ ఓటుహక్కును సోమవారం వినియోగించుకున్నారు. అనంతరం అమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అదే విధంగా పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపులో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ సరళిని పరిశీలించి కార్యకర్తలతో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్ ముచ్చటించారు. అయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడమ్మడబోయిన అర్జున్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల వెంకన్నయాదవ్, 28వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, రాజశేఖర్, ఎంఎ సలీం, సలికంటిరెయిన్‌బాబు, నాగేశ్వర్‌రావులున్నారు. అదే విధంగా నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్‌యాదవ్ తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అయన వెంట జంపాల అరవింద్, రాజశేఖర్, వెంకటనర్సయ్యలున్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అధ్వర్యంలో సిఐలు నాగార్జున, జి.సుధాకర్, వీరబాబు,ఎస్ఐలు బండి మోహన్‌బాబుయాదవ్, నరేష్‌కుమార్, రవికుమార్‌లు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత నలుగురు నిందితులు రిమాండ్

### నిందితుల వివరాలు వెల్లడించిన డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, మే 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న ముఠా నిందితులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపినట్లుమిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు తెలిపారు. స్థానిక ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ ఈనెల 25న పట్టణంలోని ఈదులగూడెం వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగాపోలీసులను గమనించిన నిందితులు పత్తి విత్తనాల సంచులను వదిలిపెట్టి వెళ్లిపోయారు. దీంతో అనుమానం వచ్చి సంబంధిత వ్యవసాయాధికారులకుసమాచారం అందించామని, అధికారులు పరిశీలించి నకిలీ విత్తనాలు అని గుర్తించి ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టగా పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో ఏపికి చెందిన గండవల్ల శ్రీరంగను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. దీంతో నకిలి విత్తనాలలో ఉన్న నిందితులను గునుగుంట్ల వీరమణికంఠ, కోటా సాంబశివరావు, ముంద్రు మల్లిఖార్జున్‌లను వాడపల్లి చెక్‌పోస్ట్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన



నిందితులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడైనపెండ్యాల జగదీశ్వర్‌రావు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును చేదించిన ఒన్‌టౌన్ సిఐ సుధాకర్, ఎస్ఐ రవికుమార్, కానిస్టేబుళ్లుఎస్.వెంకటేశ్వర్లు, జి.హుస్సేన్, పి.నాగరాజు, రైటర్ ఎస్‌కె తమిజుద్దీన్, ఎన్.నర్సింహ్మలకు ఎస్‌పి చందనాదీప్తి రివార్డు ప్రకటించినట్లు తెలిపారు.

# ఘనంగా సినీ స్వరాభిషేకం

### -కళాకారుల సేవలను గుర్తు చేసుకోవడం అభినందనీయం

### -డాక్టర్ మునీర్‌మసాఅలీఖాన్

*మిర్యాలగూడ, మే 27 ప్రభాతవార్త*

ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని మిర్యాలగూడ కళావేదిక అధ్వర్యంలో అదివారం రాత్రి సినీ స్వరాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరంమిర్యాలగూడ కళావేదిక గాయనీ గాయకులు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ మసాఅలీఖాన్ మాట్లాడుతూ ఎన్టీఆర్‌జయంతి సందర్భంగా కళాకారులు సినీ నీరాజనం అర్పించడం పట్టణంలో ఇదే మొదటిసారన్నారు. కళాకారుల సేవలను గుర్తు చేసుకోవడంఅభినందనీయమన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గాయని గాయకులు ఎన్టీఆర్ నటించిన చిత్రాల నుండి పాటలు పాడారు. అనంతరండాక్టర్‌రేట్ పొందిన డాక్టర్ మునీర్‌ను నిర్వహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు, సాంకేతిక విభాగం అధ్యక్షులు రావిరాల నరేందర్, నిర్వాహకులు శ్రీనివాసచారి, కందుకూరి సుదర్శన్, ఎం.సత్యనారాయణచారి, ఏలే సత్యనారాయణ, బుర్రి వెంకటేశ్వర్లు, అబ్రహం, సరస్వతి, మౌనిక, సుజాత, సరిత, రజిత, పరమేశ్వరి, సత్యనారాయణచౌదరి, మురళి, కిషన్‌రావు, శ్రీనివాస్, రచయిత వంగాల సైదాచారి తదితరులు పాల్గొన్నారు.






# ద్రోణాచారికి విశ్వకర్మ లెజెండ్రి అవార్డు

*గోగువారిగూడెం(మిర్యాలగూడ), మే 27 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ పురోహితుడు,గ్రామీణ వైద్యులు బంధనకంటి ద్రోణాచారి విశ్వకర్మలెజెండ్రి అవార్డు అందుకున్నాడు. ఈనెల 26న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కళాకేంద్రంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ న్యూఢిల్లీ,ఫౌండర్ అండ్ చైర్మన్ విశ్వనాథుల పుష్పగిరి అధ్వర్యంలో ఈ అవార్డును అందజేశారు. వివిధ రంగాల్లో పనిచేస్తూ విశ్వకర్మల సమాజసేవలందిస్తున్న రాష్ట్రంలోని 55మందికి అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ద్రోణాచారి మాట్లాడుతూ సమాజంలోరాణిస్తున్న కవులకు, సాహిత్యకళాకారులకు, పురోహితుల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రిపీఠాధిపతి కాత్యానేంద్ర, యాదాద్రి అలయ స్థపతి, పద్మశ్రీ అవార్డు గ్రహీత అనందవేలుచారి, బిజెపి సీనియర్ నాయకులుతల్లోజు అచారి, చర్లపల్లి డిప్యూటి సూపరింటెండెంట్, బలగం సత్యనారాయణ, ప్రముఖ సాహిత్య కళాకారిణి దాసోజు లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ దంపతులు

*తిరుమలగిరి, మే 27, ప్రభాతవార్త:*



నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆయన సతీమణి శ్రీమతి గాదరి కమలతో కలిసి తిరుమలగిరి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 449వ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఓటింగ్ సరళి పరిశీలించిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి, మే 27, ప్రభాతవార్త:*



నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా తిరుమలగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పోలింగ్ సరళిని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం పరిశీలించారు. ఓటింగ్ సరళి కాంగ్రెస్ పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై. నరేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, సుంకర జనార్ధన్, కందుకూరి లక్ష్మయ్య, అంబేద్కర్, సోమేష్, రాములు, వెంకన్న, రాముగౌడ్, తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

మోతె,27,మే,(ప్రభాతవార్త):

ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం మండల కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి.ఉదయం 8 గంటల నుండి ఓటర్లు వివిధ ప్రాంతాల నుంచి ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మండలంలో 1543 మంది ఓటర్లకు గాను 1098 ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు.మండలంలో 71శాతం ఓటింగ్ పోలైంది. ఓటు వేసేందుకు యువతి యువకులు పోటీ పడ్డారు. పోలింగ్ కేంద్రాలను సిఐ రామకృష్ణారెడ్డి పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్,రెవన్యూ, ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.







## సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

మోతె,27,మే,(ప్రభాతవార్త):



గ్రామాలలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని డిపివో సురేష్ కుమార్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో పల్లె ప్రకృతి వనం,వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్,వన నర్సరీలను పరిశీలించి, వీటిని సక్రమంగా నిర్వహించాలని అన్నారు.గ్రామ పంచాయతీ ఆస్తులను నిర్వహణను పరిశీలించారు. వైకుంఠధామాలు,చెత్త చెత్త నుంచి సంపద తయారీ సేకరించి షెడ్లలో వర్మి కంపోస్టు ఎరువులను తయారు అందుబాటులో ఉండాలని, విధేల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఇన్చార్జ్ ఎంపిడివో హరిసింగ్,కార్యదర్శి భూలక్ష్మి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్,27,మే,(ప్రభాతవార్త):



మండల కేంద్రంలో జరుగుతున్న నల్లగొండ,ఖమ్మం , వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సరళిని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ సోమవారం పరిశీలించి వివరాలను మండల కాంగ్రెస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి, దరిపెల్లి వీరన్న, గ్రామశాఖ అధ్యక్షులు బొద్దుపల్లి అంజయ్య నాయకులు జటంగి గణేష్ యాదవ్, మహేష్, గంగయ్య, భూరెడ్డి సంజీవరెడ్డి,చిత్తలూరి వెంకట్ నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

ఆత్మకూర్,27,మే,(ప్రభాతవార్త):



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా చివరి ఘట్టం పోలింగ్ సోమవారం ఆత్మకూరు ఎస్ మండలంలో ప్రశాంతంగా జరిగింది. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ బూతులను ఏర్పాటు చేసి ఓటర్లకు తగిన సౌకర్యాలు కల్పించారు. మండల కేంద్రంలో మొత్తం 2 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ముగిసింది.పోలింగ్ కేంద్రాలవద్ద బారులు తీరిన పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆత్మకూరు ఎస్ 73.14% పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం ఓట్లు 2023కాగా, పోలైన ఓట్లు 1487 .పోలింగ్ కేంద్రం 435లో మొత్తం ఓట్లు 1050 ,పోలైన ఓట్లు 766, 436 పోలింగ్ కేంద్రంలో మొత్తం ఓట్లు 1023, పోలైన ఓట్లు 721.మధ్యాహ్నం 3 గంటల వరకు మండలంలో దాదాపు ఎక్కువ శాతం ఓటింగ్ అయింది. జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్ తన ఓటు హక్కును మండల కేంద్రంలో వినియోగించుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్

నూతనకల్,27,మే,(ప్రభాతవార్త):

ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ మండలంలో ప్రశాంతంగా ముగిసిందని స్థానిక తహసీల్దార్ , సెక్టార్ ఆఫీసర్ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 1335 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా, పురుషులు945,స్త్రీలు 390 మంది ఓటర్లు ఉన్నారని, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 445 పోలింగ్ కేంద్రంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. కాగా 1335 ఓటర్లకు గాను 964 ఓట్లు పోలయ్యాయని, 700 పురుషులు, 264 మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని,మొత్తం72.21% పోలింగ్ నమోదు అయినట్లు వారు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలించినట్లు వారు తెలిపారు.



పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ జూకూరి సైదులు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## ఘనంగా 2వ రోజు లింగమంతుల స్వామి జాతర

ఆత్మకూర్,27,మే,(ప్రభాతవార్త):



ఆత్మకూరు మండల పరిధిలోని గట్టిగల్లు గ్రామంలో శ్రీ లింగమంతుల స్వామి జాతర ఉత్సవాలు సోమవారం 2వ రోజు భక్తుల సందడి సంచరించుకుంది.యాదవుల ఆరాధ్య దైవమైన లింగమంతుల స్వామి జాతర ఉత్సవాలలో భక్తులు బోనాలు ,బలిగంపలు,బలి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భారీగా భక్తులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి వేలాదిగా భక్తులు పాల్గొనగా, స్వామివారి ఆలయంలో వేలాదిమంది మహిళలు బోనాలు ,బలిగంపలతో ఊరేగింపుగా పాల్గొన్నారు. తెల్లవారుజామున బోనాల ప్రదక్షిణ బోనాల ప్రదక్షిణ ,పూజ కార్యక్రమాలు నిర్వహించారు. జాతర పరిసర ప్రాంతాలలో వెలసిన పాపుల వద్ద భారీగా భక్తులు చేరారు. జాతరకు వచ్చే భక్తుల కోసం గుడి వద్ద వెళ్లే రోడ్డు వద్ద ఉన్న గుంతలను స్పిరిట్ గ్రూప్ యువకులు శ్రమదానంతో పూడ్చారు.ఈ ఉత్సవాలలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. భేరీ వాయిస్తూ యాదవ భక్తులను ఉత్సాహపరుస్తూ సందడి చేశారు.

# పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలి

**చల్లగుండ్ల సోమయ్య**

**మాదిగ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు**

తిరుమలగిరి, మే 27, (ప్రభాతవార్త):



రాష్ట్రంలోని నూతన విద్య సంవత్సరంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ నియామకం జరిగేలా చూడాలని మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల సోమన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26,804 ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఔట్ సోర్సింగ్ సర్వీస్ పర్సన్స్ని తొలగించి ఆ బాధ్యతలు స్థానిక గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులు చేపట్టాలని గత ప్రభుత్వం ఆదేశించిందని, కానీ క్షేత్రస్థాయిలో అనేక కారణాల చేత ఈ నిబంధన ఆచరణ సాధ్యం కావడంలేదని ఆయన పేర్కొన్నారు. కేజీబీవీ మోడల్ స్కూల్ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, గత సంవత్సరం మన ఊరు మనబడి కింద మంజూరైన పాఠశాలలకు నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్టర్లకు నిధులు రాకపోవడంతో కిన్ని పాఠశాలల్లో మన ఊరు మనబడి కింద పనులు ఆగిపోయాయని, మేము చేసిన పనులకు నిధులు రాకపోవడంతో మిగతా మిగిలి ఉన్న పనులను చేయలేకపోతున్నారు. ప్రభుత్వం పెండింగ్ నిధులను మంజూరు చేసి పూర్తిగా పనులు అమలు జరిగేటట్లు చూడాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షిస్తున్న ప్రధానోపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయ్యాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షుడి ఇమ్మడి సోమ నరసయ్య అరెస్టు

తిరుమలగిరి, మే 27, (ప్రభాతవార్త):

రూ. 99 కోట్ల విలువైన సీఎంఆర్ ధాన్యం పక్కదారి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎం ఆర్) ఇవ్వకుండా ధాన్యాన్ని పక్కదారి పట్టించారన్న ఆరోపణలపై సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమ నర్సయ్య, ఆయన సోదరుడు సోమయ్యను పోలీసులు ఆదివారం అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. ఏప్రిల్ 16న తిరుమలగిరి, నాగారం మండలంలోని ఇమ్మడి సోదరులకు చెందిన రెండు రైస్ మిల్లులపై అదనపు కలెక్టర్, ఆర్డీవో, సివిల్ సప్లైస్ అధికారులు ఏక కాలంలో తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీల్లో 2020-21 సంవత్సరానికి సంబంధించి తిరుమలగిరిలోని సంతోష్ రైస్ మిల్లు నుంచి రూ. 91.31 కోట్ల విలువైన 41,365 టన్నుల ధాన్యం, నాగారం మండలంలోని ప్రగతి నగర్ మిల్లు నుంచి రూ. 7.71 కోట్ల విలువైన 3,500 టన్నుల ధాన్యం బకాయి ఉన్నట్లు అధికారులు లెక్కలు తేల్చారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తూ సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయకుండా పక్కదారి పట్టించారని సివిల్ సప్లైస్ అధికారులు మిల్లు యజమానులైన ఇమ్మడి సోదరులపై ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమ నర్సయ్య, సోమయ్యను ఆదివారం అర్ధరాత్రి సూర్యాపేటలో డి.ఎస్.పి రవి అరెస్ట్ చేసి జిల్లా మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచారని పోలీసులు తెలిపారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నదే విజయం

తుర్కపల్లి ప్రభాతవార్త:

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నదే విజయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నదే విజయం ఖాయమని అన్నారు. అత్యధిక మెజార్టీతో గెలవనున్నట్లు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు



కానుగంటి శ్రీనివాస్ యాదవ్, బోరెడ్డి వనజ, హనుమంతు రెడ్డి, మోహన్ బాబు నాయక్, కోమటిరెడ్డి సంతోష్ భాస్కర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# గడువు ముగిసిన ఐస్క్రీం ముడి పదార్థాలు స్వాధీనం

వలిగొండ ప్రభాతవార్త:



గడువు ముగిసిన ఐస్క్రీం ముడిపదార్థాలతో తయారు చేస్తున్న ఐస్క్రీం సెంటర్‌ను ఆదివారం స్థానిక ఎస్ఐ డి.మహేందర్ లాల్ విశ్వసనీయ సమాచారం మేరకు రాపోలు శ్రీహరి ఐస్క్రీం సెంటర్‌లో దాడులు నిర్వహించి బటర్ స్కచ్, చాకోబార్-24, గ్రేప్స్ బార్ 200, డైరీ కింగ్స్ కప్పులు -72, డ్యూపర్ స్కిమ్డ్ మిల్క్ పౌడర్ వంటి పదార్థాలను సీజ్ చేసి 183/2024 420, 2356ఎఫ్ఎస్ఎస్ఏ/2006 సెక్షన్‌ల క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# రాజాపేటలో భక్తిశ్రద్ధలతో హరే రామ నామ జప యజ్ఞం

## -ప్రసాద దాత ఎడ్ల బాలలక్ష్మి బాల్ రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:

గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహికంగా నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతీవర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు సోమయ్య, నంగునూరు రాజు, బుడమ సత్యనారాయణ, కాసోజు బ్రహ్మచారి, రావి శంకర్, నాల్ల శేఖర్ పద్మ, ఆడెపు శేకర్, వినయ్, సాయికిరణ్, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ(మఠం) అర్చక స్వాములు రామేశ్వర్ దాస్ మహంత్, కటకం లక్ష్మణ్, కటకం ప్రణవి, చిన్నం చంద్రశేఖర్, చామకూర అరుణ, అమృత, శ్రీవాణి మణెమ్మ, పబ్బోజు రాధమ్మ, ఊట్కూరు మాధవి,



మెరుగు ఆనందం, భద్రయ్య, కౌశిక్, భూమిక, కనిష్క భోగ లత, నారిశెట్టి మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠ మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. రాజాపేటకు చెందిన ఎడ్ల బాలలక్ష్మి తన భర్త బాల్ రెడ్డి జ్ఞాపకార్థం ప్రసాద వితరణ చేశారు. కుటుంబ సభ్యులు బాలలక్ష్మి కొడుకు కార్తీక్ రెడ్డి ప్రసాద దాత ప్రసాదం అందజేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు. వచ్చేవారం పుసునాల శివహరి, రమణలు ప్రసాదం అందజేయనున్నట్లు ప్రకటించారు.

# ఆలేరులో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ పాఠశాలలో సోమవారం నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల అధికారి తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో 2121 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, అందులో 1621 ఓట్లు నమోదు అయినట్లు తెలిపారు. 76 శాతం నమోదైనట్లు తెలిపారు. పట్టభద్రులందరూ నూతన ఉత్సాహంతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



నల్గొండ, వరంగల్, ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న క్రమ సంఖ్య రెండుకి ఒకటో ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగులు నిరుద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని, ఈ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.

# రాష్ట్ర స్థాయి టైక్వాండోలో జిల్లా క్రీడాకారులకు మెడల్స్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



హైదరాబాదులోని పిండి పుల్లారెడ్డి గార్డెన్స్ లో ఈనెల 26న నిర్వహించిన రాష్ట్రస్థాయి టైక్వాండో క్రీడలలో జిల్లా క్రీడాకారులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించిన విద్యార్థులు ఎస్.భారత్ కుమార్ రెడ్డి, ఎస్.రుచిక రెడ్డిలు గోల్డ్ మెడల్స్ సాధించగా.. ఈ.అక్షర, ఎస్.మధుర, ఎం.దీక్షిత, ఎం.విగ్నేష్‌లు సిల్వర్ మెడల్స్... ఎం.కీర్తన, ఎస్.గౌతమి, సింధు, అక్షయ, పి.వరుణ్, ఈ.నవదీప్ తేజ్‌లు బ్రోంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన క్రీడాకారులను మాస్టర్ రాధా తైక్వాండో అధ్యక్షులు మీసాల పరమేశం, జిల్లా సెక్రెటరీ మాస్టర్ కూలర్ కృష్ణ, టీ.మల్లేశం, ఏర్పుల శివప్రసాద్‌లు సన్మానించి అభినందించారు.

# ఘనంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద సోమవారం కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. అనం తరం వారు మాట్లాడుతూ.. మన భారతదేశంలో స్వతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాటం చేసి జైలుకు పోయి లాటి దెబ్బలు లెక్కచేయకుండా విజయం సాధించిన వ్యక్తి మన జవహర్లాల్ నెహ్రూ అని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత తొలి ప్రధానిగా మౌలిక వసతులు, సాగునీరుకు ప్రాజెక్టులు కట్టి వ్యవసాయం పంటలు పండే విధంగా నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు కట్టి ప్లాన్ ప్రకారం ఎన్నో డ్యాములు నిర్మించి, దేశాన్ని ముందుకు నడిపించిన ఘనత మన ప్రధాని జోహార్ లాల్ నెహ్రూకే సాధ్యమైందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ జనరల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, పిసిసి డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్, సేవాదళ్ జనరల్ సెక్రటరీ ఎండి.వాజిద్, టౌన్ ప్రెసిడెంట్ దాకూర్ ప్రకాష్, సోమ రవీందర్ రెడ్డి, టౌన్ మహిళా అధ్యక్షురాలు స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ పూర్తి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న పట్టభద్రులు పోలింగ్ బూతుల వద్ద బారులు తీరిన యువత పెద్ద మొత్తంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించిన పోలీసులు సాయంత్రం వరకు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. యాదగిరిగుట్ట మండలంలో 75.75 శాతం పోలింగ్ నమోదు అయింది. మొత్తం 2,100 మంది పట్టభద్రులు ఉండగా 1,591 తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. వీరిలో పురుషులు 941, స్త్రీలు 650 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ హుండీ ఆదాయం లెక్కింపు

మఠంపల్లి మే 27 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం సోమవారం లెక్కించారు. 65 రోజులకుగాను ప్రధాన హుండీ ద్వారా రూ.12,49,936లు, అన్నదానం హుండీ దా ్వరా రూ.47,310లు, కళ్యాణ కట్నాల హుండీ ద్వారా రూ.3,55,340లు, మొత్తం రూ.16,52,586లు వివిధ హుండీల ద్వారాభక్తులు కానుకల రూపంలో స్వామివారికి సమరి ్పించినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఆలయ కార్యనిర్వహణ అధి కారి సిరికొండ నవీన్ తెలిపారు. హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయశాఖ నల్లగొండ సహాయ కమీషనర్ కె.మహేందర్‌కుమార్ పర్యవేక్షణలో జరిగినట్లు వారు తెలిపారు. శ్రీసాయి సేవాసంఘం సభ్యులు 90 మంది, దేవస్థాన



అర్చకులు, సిబ్బంది, హుండీ లెక్ ్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారని వారన్నారు.

# నేరేడుచర్లలో ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్

## నేరేడుచర్లలో ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్

## 74.4 శాతం పోలింగ్

## నాయకులతో ఓటింగ్ సరళిని పరిశీలించిన మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

నేరేడుచర్ల మే 27 ప్రభాతవార్త





నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్ని క పోలింగ్ నేరేడుచర్లలో ప్రశాంతంగా జరిగింది. నేరేడుచర్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాల్లో 2290 ఓట్లకుగాను 1126 మంది పురుషులు, 587 మంది మహిళల ఓటు హక్కు వినియోగించుకోగా 1713 ఓట్లు పోలింగ్ జరిగి 74.4 శాతం నమోదైంది. 488 పోలింగ్ కేంద్రంలో 760 ఓట్లకుగాను 575, 489 పోలింగ్ కేంద్రంలో 775 ఓట్లకుగాను 587, 490 పోలింగ్‌కేంద్రంలో 755 ఓట్లకుగాను 551 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొట్టమొదటిసారిగా పట్టభద్రుల ఎన్నికకు యువతులు ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొని ఓటు వేశారు. మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలిసి ఓటింగ్ సరళిపై చర్చించారు. బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా శ్రీలతారెడ్డి, కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభం నుండే యువతీ యువకులు బారులు తీరి తమ ఓటు వేశారు. 12 మంది పోలింగ్ సిబ్బంది 15 మంది పోలీస్ సిబ్బందితో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించారు. సెక్టోరియల్ అధికారి శ్రీదేవి, ఎండిఓ సోమసుందర్‌రెడ్డిలు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రవీందర్‌నాయక్ బందోబస్త్ నిర్వహించారు. పోలింగ్‌కేంద్రం సమీపంలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ అభ్యర్థుల గెలుపుకోసం ఓటర్లను కలవడంతో కోలాహలంగా కనిపించింది.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

## డివిజన్‌లో 73.99 శాతం పోలింగ్

## ఓటు హక్కు వినియోగించుకున్న 9,737 మంది పట్టభద్రులు

హుజూర్‌నగర్‌టౌన్ మే 27 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా ఉమ్మడి ఖమ ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సోమవారం సాయంత్రం





4గం.లకు ముగిసింది. నియోజకవర్గంలో 73.99 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మొత్తం నియోజకవర్గంలో 9 పోలింగ్ కేంద్రాలలో 18 పోలింగ్ బూత్‌ల ను ఈ ఎన్నికల కోసం ఏర్పాటు చేయగా ఉదయం నుంచే పట్టభద్రులైన ఓటర్లు భారీ స్థాయిలో వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గం లో మొత్తం 13,160 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా, అందులో 9,737 మంది పట్టభద్రులు ఓటర్లు తమ ఓటు హక్కును నియోజకవర్గంలో కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో వినియోగించుకోవడం జరిగింది. నియోజకవర్గవ్యాప్తంగా జరిగిన ఓటింగ్‌లో పాలకీడులో 879 మందికి గాను 659 మంది, నేరేడుచర్లలో 2,2 90 ఓటర్లకు గాను 1713 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గరిడేపల్లిలో 2,581 మంది పట్టభద్రులు ఉండగా 1920 మంది ఓటు హక్కును విని యోగించుకున్నారు. మఠంపల్లిలో 1837 మంది పట్టభద్రుల ఓటర్లకుగాను 1300 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే మేళ్లచెరువులో 1334 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 947 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే చింతలపాలెంలో 791 మంది పట్టభ ద్రులు ఉండగా 598 మంది తమ ఓటు హక్ కును వినియోగించుకోవడం జరిగింది. హుజూర్‌నగర్ పట్టణంతోపాటు మండలవ్యాప్తంగా 929మంది పట్టభద్రులకుగాను 730మంది ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో జరిగిన ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. జూన్ 5న ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి.

## హుజూర్ నగర్

వార్త

# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు

మేళ్లచెరువు మే 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, బిల్వఅర్చనలు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, హారతులు, అన్న ప్రసాదవితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చ ్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేళ్లచెరువులో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

## 947 మంది ఓటు వేసిన పట్టభద్రులు

మేళ్లచెరువు మే 27 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల పట్టభద్రుల ఎమె ్మల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో సోమవారం ప్రశాంతంగాఓటింగ్ జరిగింది. మండలంలో 1334 మంది పట్టభద్రులు ఉండగా, 947 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 71శాతం పోలింగ్‌జరిగినట్లుగా ఎన్నికల అధికారులు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

మఠంపల్లి మే 27 ప్రభాతవార్త



నల్లగొండ, వరంగల్, ఖమ ్మం పట్టభద్రుల ఎమె ్మల్సీ ఎన్నిక మండలంలో సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 492, 493 పోలింగ్ బూత్‌లు ఏర్పా టు చేశారు. మొత్తం 1837 మంది పట్టభ ద్రులు ఉండగా 1300 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసిల్దార్ మంగ రాథోడ్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎని ్నకలు జరిగినట్లు ఆమె తెలిపారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హుజూర్‌నగర్‌టౌన్ మే 27 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని గడ్డిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మఠంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 2006–2012 విద్యా సంవత్సరంకు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు 12 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న నాటి రోజులను, సంఘటనలను గుర్తు చేసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని సంతోషంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పుష్ప గుచ్ఛాలతో అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కార్య క్రమంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. ఈ కార్య క్రమంలో మాజీప్రిన్సిపాల్ అంజయ్య, ఉపాధ్యాయులు రవికృష్ణ, జ్యోతి, అనురాధ, భగీరథ, మహేశ్వరి, పుల్లయ ్యలతోపాటు విద్యార్థులు పి.రేణుక, కొదమగుండ్ల సంధ్య, పిడమర్తి రజిత, చింతమళ్ల మనీషా, దాసరి అనూష, లక్ష్మికళ, చిలక ప్రశాంతి, షేక్ ఫాతిమ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులందరు ఓటు హక్కును వినియోగించుకోవాలి



## పట్టభద్రులందరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-సమాజానికి ఉపయోగపడే వ్యక్తులను ఎన్నుకోవాలి**

**-వేములపల్లి, మాడ్గులపల్లిలో పోలింగ్ సరళిని పరిశీలించిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి**

వేములపల్లి/మాడ్గులపల్లి ప్రభాతవార్త:

శాసన మండలి కమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల స్థానానికి వేములపల్లి, మాడ్గులపల్లి మండలలో సోమవారం జరిగిన ఉపెన్నికల సరళిని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుతో కలిసి పరిశీలించారు. ముందుగా వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించి కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కు పౌరునికి కల్పించిన ప్రజాస్వామ్య హక్కు అని, ఓటు వేయలేకపోవడం మనల్ని మనము మోసం చేసుకోవడమే అన్నారు. ఓటు హక్కు వప్రజాయుధంలాంటిదని పట్టభద్రులు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకొని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులను ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, కట్టా మల్లేష్ గౌడ్, పేరాల కృపాకర్ రావు, లింగారావు, నంద్యాల శ్రీరాంరెడ్డి, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, నాగవెల్లి శంకర్, ఉగ్గే మునీశ్వర్ రావు, దైద జాన్సన్, పుట్టల సందీప్, చంటి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించారు. బీఆర్ఎస్ నాయకులతో ముచ్చటించి పోలింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు, వైస్ ఎంపీపీ సూదిరెడ్డి సుమలత శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మోసిన్ అలీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, జెర్రిపోతుల రాములు గౌడ్, మారుతీ వెంకట్ రెడ్డి, అల్లుబెల్లి గోవిందరెడ్డి, కత్తి కనకరెడ్డి, కర్ర ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలను విజయవంతంగా పూర్తి చేశాం

## పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి



అడ్డగూడూరు ప్రభాతవార్త:

అడ్డగూడూరు మండలంలో యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలను విజయవంతంగా పూర్తి చేశామని పీఏసిఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి తెలిపారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ళు పూర్తయిన సందర్భంగా పట్టణ కేంద్రంలోని ఆ సొసైటీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో చిర్రగూడూరు, జానకీపురం, లక్ష్మీదేవికాలువ, గట్టుసింగారం, వెల్దేవి, కంచనపెల్లి, ఆజీంపేట గ్రామాల్లో సహకార సంఘాలు ఉన్నాయని తెలిపారు. ఏడు సహకార సంఘాల ద్వారా 546 రైతుల నుండి 41వేల 689 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని వివరించారు. ధాన్యం కొనుగోలులో అకాల వర్షాలతో ఇబ్బందులు ఎదురైనా వాటిని తమ సిబ్బంది అధిగమించారని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి డబుల్లను మరో వారం రోజులలోపు వేసేవిధంగా తమ సిబ్బంది ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే సీజన్‌కు మరిన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్ వేముల బిక్షం, సీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠినమైన చర్యలు



మోత్కూర్ ప్రభాతవార్త:

నకిలీ విత్తనాలు అమ్మితే కఠినమైన చర్యలు తీసుకుంటామని దుకాణం లైసెన్స్ రద్దు చేస్తామని ఆలేరు వ్యవసాయ సహాయ సంచాలకులు బి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మోత్కూర్ వ్యవసాయ కార్యాలయంలో మోత్కూరు, గుండాల, ఆత్మకూరు, అడ్డగూడూరు మండలాల ఎరువుల విత్తనాల దుకాణం దారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎక్కువ ధరలు వేసిన చర్యలు తీసుకుంటామని రోజువారీగా అమ్మిన విత్తనాలు ఎరువుల రిజిస్టర్ను రోజువారీగా మెయింటైన్ చేయాలని ఆయన కోరారు. లేనిచో కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలని, ఎక్కువ ధరలకు కూడా అమ్మకూడదని, రోజువారిగా రిజిస్టర్ మైంటైన్ చేయాలని ఆయన కోరారు. విత్తనం స్టాక్ వివరాలను ధరల పట్టికను రోజువారీగా మెయింటైన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో స్వప్న, అరుణ కుమారి, దుకాణం డీలర్లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**-మాడ్గులపల్లిలో 79.8శాతం**

**-వేములపల్లిలో 74 శాతం పోలింగ్ నమోదు**

వేములపల్లి/మాడ్గులపల్లి ప్రభాతవార్త:

వరంగల్, ఖమ్మం, నల్లగొండ శాసన మండలి పట్టభద్రుల స్థానానికి సోమవారం జరిగిన ఉప ఎన్నికలు వేములపల్లి, మాడ్గులపల్లి మండలాలల్లో ప్రశాంతంగా ముగిశాయి. మాడ్గులపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూం.1లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెంబర్ 506లో మొత్తం 745 మంది పురుషులు మొత్తం 592 మంది ఓటింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మాడ్గులపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూం.2లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెంబర్ 507లో మొత్తం 692 మంది ఓటర్లకు గాను 174 మహిళలు 381 మంది పురుషులు మొత్తం 555 మంది ఓటింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 79.8 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగిందని ఎన్నికల అధికారులు తెలిపారు.






తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్

అడ్డగూడూరు ప్రభాతవార్త:

ఖమ్మం, వరంగల్, నల్లగొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. 4 గంటల్లోపు క్యూలైన్లలో నిల్చున్న వారికి ఓటేసేందుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పించారు. అడ్డగూడూరు మండలంలో సుమారు 75 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## నేడు శాలిగౌరరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

శాలిగౌరారం ప్రభాతవార్త:

శాలిగౌరారం మండల కేంద్రంలోని 132/33 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు చేపట్టనున్న దృష్ట్యా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు శాలిగౌరారం ట్రాన్స్ కో ఏఈ శ్రీధర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గదంటల వరకు తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్త్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీధర్ కోరారు.

## శాలిగౌరారంలో ప్రశాంతంగా ఎన్నికలు

శాలిగౌరారం ప్రభాతవార్త:

శాలిగౌరారంలో ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 1807 ఓటర్లకు గాను 1259 మంది ఓటు ఏశారు. 69.6 శాతం మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం వేళలో పెద్ద ఎత్తున ఓటర్లు బారులు తీసి క్యూ లైన్‌లో ఇబ్బంది పడ్డారు. మహిళా ఓటర్లు ఓటింగ్ పట్ల అంతగా ఆసక్తి చూపలేదు. సెక్టర్ ఆఫీసర్ జమీల్, తహసిల్దార్ మహ్మద్ అన్వర్ హుస్సేన్, ఆర్ఐ మంత్రి నవీన్ కుమార్, ఎస్ఐ వి.ప్రవీణ్‌కుమార్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు.

## మోత్కూర్‌లో 80శాతం పోలింగ్ నమోదు

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మండలం మున్సిపాలిటీ కేంద్రంలో వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్‌లో 80 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎమ్మార్వో రాంప్రసాద్ తెలిపారు. మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎన్నికల పోలింగ్‌లో మొత్తం 1496 ఓట్లు ఉండగా 1192 ఓట్లు పోలయినాయి. ఇందులో 419 బూతులు 789 ఓట్లగాను 623 ఓట్లు పోలైనాయి. 420 బూతులు 707 ఓట్లకు గాను 569 ఓట్లు నమోదు పోలైనాయి. పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు స్థానిక ఎమ్మార్వో రాంప్రసాద్ తెలిపారు.

# నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**-మైనర్ వాహనాలు నడిపితే వారితో పాటు తల్లిదండ్రులకు కూడా మోటార్ వెహికల్ చట్టం ప్రకారం శిక్ష అర్హులు**

**-జాతీయ రహదారిపై భారీ వాహనాలు నిలపరాదు**

**-ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదు**

**-ధనుంజయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కొండమల్లేపల్లి**

కొండమల్లేపల్లి, మే 27 (ప్రభాతవార్త):

వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ప్రతీ రోజు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనల విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోబడుతాయి. వాహనదారులు తమ వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్నారని అది చట్టరీత్యా నేరమని ఇకనైనా తమ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఉండాలని లేని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తిరిగే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయబడుతాయని హెచ్చరించారు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్స్ వాహనాలకు బిగించుకోవాలని కొంతమంది నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతూ అనేక నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని లేని యెడల ఎంవీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయబడుతాయని హెచ్చరించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):



నల్గొండ, వరంగల్, ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా యాదగిరిగుట్టలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... పట్టభద్రులంతా స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. నూరు శాతం పోలింగ్ లో పాల్గొని అందరికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.

# పోలింగ్ సమయంలో పలువురు ప్రముఖుల సందర్శన

రాజాపేట (ప్రభాతవార్త):



ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా సోమవారం రాజాపేటలోని పోలింగ్ కేంద్రంకు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు ప్రతినిధులు వచ్చారు. రాజాపేట బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ జరుగుతున్న సమయంలో ఎన్నికల ఇన్చార్జి కాదురి అరున, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర హాజరు కాగా మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు, మాజీ అధ్యక్షులు కాయతి బాల రెడ్డి, మేకల రమేష్, బింగి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్ధేశ్వర్, ఎక్కల దేవి శ్రీహరి, కొన్నె విజయ్, ఇతర మండల నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి పోలింగ్ శారలిని పరిశీలించి, ఓటర్లతో మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, మంచాల వీరేశం, నమిల కేదారి, గౌటే లక్ష్మణ్, అంకతి బాలయ్య, నాగిర్తి రాజిరెడ్డి, బల్ల యాదేశ్, జెల్ల భిక్షపతి గౌడ్, మసిరెడ్డి సురేందర్ రెడ్డి, రామ్ గళ్ల శ్రీను, రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, మేడిశెట్టి సురేష్, చల్లూరు సుధాకర్, నీరటి బాల నర్సయ్య, బొద్దుల నగేష్, సిలువేరు బాలరాజు గౌడ్, రాజాపేట మండల యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్, గాడిపల్లి శ్రవణ్, నర్సటి కనకయ్య, పుల్లంగారి పోచయ్య తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, బల్మూరి వెంకట్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగబాలు, రాజాపేట పోలింగ్ కేంద్రం వద్దకు రాగా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రామ్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, యువజన విభాగమధ్యక్షులు పల్లె సంతోష్ కుమార్, గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్ర గోకుల జస్వంత్, బొంగోని ఉప్పలయ్య, నావెత్తి గోపి, రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, గుర్రం సిద్ది రాములు, రేగు సిద్దులు, భోగ హరినాథ్ పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న తీన్మార్ మల్లన్న

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ అతని భార్య మమత లక్ష్మీతో కలిసి సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పట్టభద్రులు సద్వినియోగం చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్ఓ

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి సోమవారం నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## సింగారంలో పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సమ్మేళనం

**-ప్రైవేట్ ప్రాథమిక స్థాయిలో శ్రీకారం చుట్టిన విద్యార్థులు**

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం సింగారం గ్రామంలోని 1998-1999 విద్యా సంవత్సరం గౌతమి స్కూల్ 5వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని రాజాపేట మండలం సింగారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మొదటిసారిగా ప్రైవేటు పాఠశాల ప్రాథమిక స్థాయి విద్యార్థులు ఇలాంటి కార్యక్రమానికి సింగారం పూర్వ విద్యార్థులు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పారుపల్లి వెంకటరెడ్డి, కర్ల రేణుక, ఏరువ సత్తిరెడ్డి, పాల్వాయి కరుణ, పంపు బాల నర్సయ్య ఉపాధ్యాయులుగా ఉన్నారు. 1998-99 పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ చేసుకుంటున్న పూర్వ విద్యార్థులు వంపు మహేందర్, మన్నే కనకయ్య, షేక్ పాదుల్ బాబా, మరికొండ రాజు కొత్తజాల, బొమ్మకంటి కరుణాకర్, కొత్తజాల కొన్యాల సంపత్ రెడ్డి కొత్తజాల, జాప సురేష్, పంపు కనకయ్య, కోపూరు భాస్కర్ రెడ్డి, దండే బాలచందర్, పబ్బోజు వెంకటాచారి, పోచంపల్లి సుధాకర్, వంపు స్వామి, తమ్మడి ప్రభాకర్, పాశం కవిత, కర్ల కవిత, గుర్రాల కవిత, కొన్నె కవిత, కడవేరుగు సరిత, ఇద్దెల శిల్ప, కోపూరు భార్గవి, బోనాల మహేశ్వరి, మరిపల్లి సంతోషిల ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు. గురువులను సత్కరించి ఆశీర్వాదం పొందారు. సామూహికంగా భోజనాలు చేశారు. విద్యార్థి దశలో తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. తాము చదువుకున్న సమయంలో ప్రస్తుత పరిస్థితులను పూర్వ విద్యార్థులు గుర్తు చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

పెద్దవూర, మే 27 (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం ఓటర్లు 1338 కాగా 685మంది పురుషులు 270మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 955ఓట్లు పోలు కాగా 71.38శాతం నమోదు అయిందని పాపారావు తెలిపారు. ఈ పోలింగ్ తహసీల్దార్ సరోజ సబ్ ఇన్స్పెక్టర్ వీరబాబు, ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, సైదులు, డాకు, హరిలాల్, హౌజా, కోట అంజి, వైద్య సిబ్బంది, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

తుంగతుర్తి, మే 27 (ప్రభాతవార్త):

132/33కెవి తుంగతుర్తి సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 11గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. కావున ఆ సబ్‌స్టేషన్ కింద ఉన్నటు వంటి రెడ్డిగూడెం, ముకుందాపురం పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకున్న డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు దంపతులు

తుంగతుర్తి, మే 27 (ప్రభాతవార్త):

ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు-అనిత దంపతులు సోమవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గల 450 పోలింగ్ బూత్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. తుంగతుర్తి జడ్పీహెచ్ఎస్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జడ్పీచైర్మన్ దీపిక యుగేందర్ రావు దంపతులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## తుర్కపల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల అధికారి తహసీల్దార్ దేశ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో 962 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, అందులో 819 ఓట్లు నమోదు అయినట్లు తెలిపారు. 85.14శాతం నమోదైనట్లు తెలిపారు. ఇందులో స్త్రీలు 250 మంది పురుషులు 569 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. పోలింగ్ చాలా ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు.



# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



జోరుగా...హుషారుగా....పాల్గొన్న పట్టభద్రులు

పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లోనే డబ్బుల పంపిణి

పటిష్టంగా పోలీసులు ఎన్నికల బందోబస్తు

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరిశీలన

హుజుర్‌నగర్ (గరిడేపల్లి) మే 27 ప్రభాతవార్త : హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలో సోమవారం జరిగిన వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాల్లో 13160 మంది ఓటర్లు ఉండగా 18 పోలింగ్ కేంద్రాల ద్వారా 9737 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం



73.99 శాతం పోలింగ్ నమోదు అయినట్లు సంబంధిత ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. హుజుర్నగర్ పరిధిలోని 7పోలింగ్ కేంద్రాల్లో 3448 మంది ఓటర్లు ఉండగా,2601 మంది ఓటు వేయగా 75.43 శాతం నమోదయ్యింది. మఠంపల్లి మండలంలోని రెండు పోలింగ్ కేంద్రాల పరిధిలో 1837మంది ఓటర్లు ఉండగా 1300 మంది ఓటు వేయగా 70.76 శాతం నమోదయ్యింది. గరిడేపల్లి మండల పరిధిలో 3 పోలింగ్ కేంద్రాల పరిధిలో 2581 మంది ఓటర్లు ఉండగా 1920 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 74.39 శాతం నమోదయ్యింది. నేరేడుచర్ల పరిధిలోని 3 పోలింగ్ కేంద్రాల పరిధిలో 2290 మంది ఓటర్లు ఉండగా 1796మంది ఓటు వేశారు. ఇక్కడ నియోజకవర్గంలోనే అత్యధికంగా 78.42 శాతం నమోదయ్యింది. పాలకవీడు మండల పరిధిలోని ఒక పోలింగ్ కేంద్రంలో 879 మంది ఓటర్లు ఉండగా 659 మంది ఓటు వేయగా 74.97 శాతం నమోదయ్యింది. మేళ్లచెర్వు మండల పరిధిలో 1334 మంది ఓటర్లు ఉండగా 947 మంది ఓటు వేయగా 70.99 శాతం నమోదయ్యింది. చింతలపాలెం మండల పరిధిలో 791 మంది ఓటర్లు ఉండగా 598 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా 75.60 శాతం నమోదయ్యింది. మొత్తం ఏడు మండలాల్లో నేరేడుచర్ల మండలంలో అత్యధికంగా 78.42 శాతం నమోదు కాగా మఠంపల్లిలో 70.76 శాతం తక్కువగా నమోదయ్యింది.

**బారుల తీరిన ఓటర్లు :** నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉదయం నుంచే ఓటర్లు పెద్ద ఎత్తున చేరుకుని బారులు తీరారు. మధ్యాహ్నం వరకు దాదాపు సగానికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లను సంబంధిత అధికారులు ఏర్పాటు చేశారు. ఓటింగ్ తీరును ఎన్నికల అధికారులు పర్యవేక్షించారు. మాజి మంత్రి జగదీశ్‌రెడ్డి నియోజకవర్గంలోని ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో అత్యధికంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకుల హడావిడి కనిపించింది. స్వతంత్ర అభ్యర్థులకోసం కొన్నిచోట్ల ప్రచారాలు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా హుజుర్‌నగర్ సిఐ చరమందరాజు ఆధ్వర్యంలో ఆయా మండలాల ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

**పోలింగ్ కేంద్రాల సమీపంలోనే పంపిణి :** ఎంఎల్‌సి ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల సమీపంలో అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు తమ ప్రచారాలను చేసుకున్నారు. ఇక్కడ ట్విస్టు ఏమిటంటే ప్రచారాలు చేసుకునే వద్ద ఓటర్లను పిలిచి డబ్బులు పంపిణీ చేయటం కనిపించింది. కొంతమందిని పిలిచి డబ్బులు ఇచ్చి ప్రాధాన్యత ఓటును వేయాలని ప్రచారం చేసుకున్నారు. మరికొంతమంది నాయకుల వద్దకు వచ్చి మరి డబ్బులు అడగటం కనిపించింది. ఒక సందర్భంలో ఆలస్యంగా వచ్చిన ఓటర్లు నాయకుల వద్దకు వెళ్లి డబ్బులు అడగగా చేతులు ఎత్తివేయటం కనిపించింది. విద్యావంతులు అయినప్పటికి డబ్బు చుట్టే ఓటర్లు తిరగటంపై అక్కడ ఉన్న అన్ని పార్టీల నాయకులు చర్చించుకోవటం కనిపించింది. గతంలో కొంత రహస్యంగా డబ్బులు పంపిణీ జరిగేది.ఇప్పుడు బహిరంగగానే డబ్బులు పంపిణీ జరగటంపై సర్వత్ర చర్చ జరిగింది.

# హత్య కేసును చేదించిన సూర్యాపేట పోలీసులు

– నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

– సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే హెచ్చరిక

ప్రభాతవార్త, సూర్యాపేట: ఈ నెల 23న మోతే గ్రామ శివారులో జరిగిన నందికొండ వెంకన్న హత్య చేసును సూర్యాపేట పోలీసులు చాకచక్యంగా చేదించారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపిన వివరాలు ప్రకారం మృతుని తల్లి సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌లతో హత్య కేసును చేదించినట్లు తెలిపారు. నందికొండ వెంకన్న 2022 సంవత్సరంలో డబ్బుల పంచాయతీ విషయంలో బెజవాడ రాజశేఖర్‌ను హత్య చేశాడని బెయిల్ మీద విడుదలైన వెంకన్న రాజశేఖర్ కుటుంబ సభ్యులతో ప్రాణహాని ఉందని టేకుమట్ల గ్రామంలో తన పెద్దమ్మ ఇంట్లో ఉంటున్నాడని తెలిపారు. రాజశేఖర్ హత్యకు ప్రతీకారంగా రెండు సంవత్సరాల నుండి వెంకన్నను హతమార్చుటకు రాజశేఖర్ అన్న అయినా బెజవాడ రమేష్ వెంకన్న స్నేహితుడైన ఖమ్మంపాటి సైదులు కలిసి టేకుమట్లలో ఉంటున్న వెంకన్నను హత్య చేయుటకు రెక్కీ నిర్వహించి ఈ నెల 21న బెజవాడ జానయ్య బోడ



సతీష్ కుమార్ ఇస్లావత్ సురేష్‌ల సహకారంతో మహేంద్ర సుప్రో వాహనంతో ఈ నెల 23 ఉదయం మోటర్ సైకిల్ పై వెళ్తున్న వెంకన్నను వెనకండి ఢీకొట్టగా వెంకన్న కింద పడిపోవడంతో బలవంతంగా వెంకన్నను వాహనంలో తీసుకెళ్లి మోతే గ్రామ శివారులో వెంకన్న మోడకు తాడును చుట్టి చంపారని అక్కడే ఉన్న కర్రలను శవం పై వేసి పెట్రోల్‌తో తగలబెట్టారని తెలిపారు. మొదటి ముద్దాయి అయినా బెజవాడ రమేష్‌ను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు ఎస్పీ తెలపారు. కేసును చేదించిన సూర్యాపేట డిఎస్పి జి రవి సిఐ వై సురేందర్ రెడ్డి సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్‌ను, వారి సిబ్బందిని ఎస్పీ అభినందించారు.




# జిల్లాలో 73.15 శాతం పోలింగ్


– ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ

– అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రత

– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు

ప్రభాతవార్త, సూర్యాపేట: జిల్లాలో శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల పారదర్శకంగా చేపట్టామని జిల్లా ఎఐన్నకల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని డివిజన్లలో ఎన్నికల నిర్వాహణలో భాగంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 71 కేంద్రాల్లో ప్రశాంతంగా ఓటింగ్ జరిగిందని అన్నారు. జిల్లాలో జరిగిన ఓట్ల వివరాలు మొదటి రౌండ్‌లో పురుష ఓట్లు 4,258, మహిళ ఓట్లు 1,570 పోల్ కాగా 11.32 శాతం నమోదు, రెండో రౌండ్‌లో పురుష ఓట్లు 10,813, మహిళ ఓట్లు 5,290 పోల్ కాగా 31.27 శాతం నమోదు, మూడో రౌండ్‌లో పురుష ఓట్లు 17,968, మహిళల ఓట్లు 9,220 పోల్ కాగా 52.80 శాతం నమోదు, 4వ రౌండ్‌లో పురుష ఓట్లు 24,142, మహిళ ఓట్లు 12,225 పోల్ కాగా 70.62 శాతం నమోదు అలాగే జిల్లాలో పురుషుల ఓట్లు 25,447, మహిళల ఓట్లు 12,222 మొత్తం 37,669 ఫోల్ కాగా 73.15 శాతం ఓటింగ్ నమోదు అయ్యిందని కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్ తదుపరి ఆయా నియోజక వర్గాల పరిధిలోని గల పోలింగ్ కేంద్రాల నుండి పోలింగ్ బాక్సులను సంబంధిత ఏ.ఆర్.ఓల ఆధ్వర్యంలో సెక్టార్ అధికారులు సమక్షంలో పటిష్ట భద్రత నడుమ 16 రూట్ల వాహనాల ద్వారా కలెక్టరేట్‌లోని ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్స్ లలో పోలింగ్ బాక్సులను భద్ర పర్చడం జరుగుతుందని తెలపారు. జిల్లాలో పట్టభద్రుల ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి ఈ సందర్భంగా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సి.హెచ్ ప్రియాంక అదనపు యస్.పి నాగేశ్వరరావు, ఆర్.డి.ఓ వేణుమాధవ్, తహశీల్దార్లు, సెక్టార్ అధికారులు, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా రోడ్డు ప్రమాదంలో యాదగిరిగుట్ట యువతి మృతి







చదువుకుంటూ తన కూతురిని ఉన్నత విద్యా అభ్యసించడం కోసం అమెరికాను పంపానని విద్య పూర్తి చేసుకుని ఉద్యోగం వచ్చి ఉన్నత స్థాయికి వెళ్తుంది అనుకున్న తరుణంలో కూతురుకు అకస్మాత్తుగా ఇలా జరగడం కుటుంబ సభ్యులు శోకసము ద్రంలో మునిగిపోయారు. తాము తట్టుకోలేక పోతున్నామని, తమకు ప్రభుత్వం ఆదుకొని తగిన న్యాయం చేయాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి

కాగా ఆదివారం రాత్రి కూరగాయలు కొనుక్కొని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో కారు వెనుక నుండి ఢీకొట్టడంతో సౌమ్య మృతి చెందినట్లుగా అమెరికా వారు తెలిపిన సమాచారం అని సౌమ్య తండ్రి తెలిపారు.. కానీ అక్కడ ఏం జరిగిందో మాకు తెలియదు కావున ఇండియన్ అంబాసి గవర్నమెంట్ త్వరగా మా కూతురు మా దగ్గరకు పంపవలసిందిగా సౌమ్య తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కోరారు. సౌమ్య తండ్రి కోటేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ.. తనకు ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారని, తాను ఒక చిన్న కిరాణం కొట్టు నడుపుతూ తన ఇద్దరు పిల్లలను

